స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 65 | శుక్రవారం, 24 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 65 | FRDAY, JULY 24, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## నేడు విద్యాసంస్థల బంద్

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌తో బంద్‌కు పిలుపు ఇచ్చిన పలు విద్యార్థి సంఘాలు
- సెలవు ప్రకటించిన ప్రైవేటు స్కూళ్లు, కాలేజీలు
- జేఎన్‌టీయూ, ఓయూ, కాళోజీ యూనివర్సిటీల పరిధిలో నేడు జరగాల్సిన పరీక్షలు వాయిదా

2

# గ్లోబరీనా.. కేటీఆర్ బినామీ!

- దాని అడుగుజాడల్లోనే నీట స్కాం.. సిబిఎస్ఈ ఫలితాల్లోనూ ఘోర వైఫల్యం
- గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది బలి
- పేరు మార్చుకుని పరీక్షల కాంట్రాక్ట్ పొందింది
- గ్లోబరీనా తప్పిదాలకు కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి
- ధర్మేంద్ర రాజీనామాను బిఆరఎస్ ఎందుకు డిమాండ్ చేయదు
- బీఆరఎస్, బీజేపీలు రెండూ ఒక్కటే
- సర్ ప్రక్రియలో ఎస్సీఎస్టీ, ఓట్లు తొలగించే కుట్ర
- అందుకే అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నాం
- ఓటు లేకపోతే పథకాలు పోతాయని హెచ్చరిక
- మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, జులై 23 (వార్త వేదిక సూర్య):** గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు ఆరోపించారు. గురువారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది చనిపోయారని.. ఆ సంస్థ పేరు మార్చుకొని పరీక్షల కాంట్రాక్టు పొందిందని వ్యాఖ్యానించారు. వీటి ఆధారంగానే నీట్ కుంభకోణం జరిగిందన్నారు. గ్లోబరీనా తప్పిదాలపై కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ ముక్కు నేలకు రాయాలన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విషయంలో బీఆరఎస్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆరఎస్ నేత కేటీఆర్, బీజేపీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ బర్త్‌డేపై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'కేటీఆర్ పుట్టిన రోజు దావత్ ఇస్తాడో అడగాలి. కేటీఆర్ ఇచ్చే దావత్ నేను తీసుకోలేనేమో. ఆయనవి అన్నీ వేరే పార్టీలు' అంటూ సెటైర్ విసిరారు. హరీశ్ గొప్పవాడైతే మంత్రి పదవి నుంచి మిగతా 2లో..

## విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్‌లు

- నాణ్యతలో రాజీపడకుండా సరఫరా
- క్యూర్ పరిధిలో మంచినీటి ప్రణాళికలు
- అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి

2 లో..



## నేటి తరానికి తగ్గుతున్న ఓపిక

- హనీమూన్ మర్డర్ ఘటనే నిదర్శనం
- సోనమ్ బెయిల్ రద్దు చేసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జులై23:** సమాజం అనేక మార్పులకు లోనవుతున్న కారణంగా హనీమన్ మర్డర్ లాంటి ఘటనలు వెలుగు చూస్తున్నాయని సుప్రీం కోర్టు తాజాగా వ్యాఖ్యానించింది. గతేడాది హనీమన్ సందర్భంగా భర్తను హత్య చేసిన సోనమ్ రఘువంశీ బెయిల్‌పై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ఈ వ్యాఖ్యలను చేసింది. ఈ కేసులో జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్, జస్టిస్ పీబీ వరాలె ధర్మాసనం సోనమ్ బెయిల్‌ను రద్దు చేసింది. ఆమె మడు వారాల్లో లొంగిపోవాలని ఆదేశించింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం పలు మిగతా 2లో..



# ఎల్‌నినో ఎఫెక్ట్ తీవ్రమే

- తాగునీటికి కటకట రావొచ్చు.. ఎద్దడి నివారణకు ప్రాధాన్యం
- పశుగ్రాసానికి కొరత రావొద్దు.. ఉన్న నీటిని పొదుపుగా వాడాలి
- ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలి
- కృష్ణా డెల్టాలో వరి ఎక్కువ సాగు చేయకుండా చూడాలి
- వర్షాభావంతో రైతు నష్టపోకూడదు.. సబ్సిడీపై సీడ్‌బాల్స్
- బనకచర్ల మీదుగా గోదావరి-కావేరి సంధానానికి కేంద్రం ఓకే
- దీపం-2 కింద 4 నెలలకోసారి ఒకే రోజు లబ్ధిదారులకు డబ్బులు
- భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభానికి 1న ప్రధాని వస్తున్నారు
- ఉత్తరాంధ్రలో ఒకరోజు ముందే పింఛన్ల పంపిణీ
- ఆగస్టు చివర్లో మదనపల్లెలో ఉద్యాన హబ్ ప్రారంభం: సీఎం
- పొగాకు రైతుల రుణాల రీషెడ్యూల్ మంచిదన్న మంత్రులు
- సమన్వయంతో సంక్షోభాన్ని అధిగమిద్దాం: సీఎం చంద్రబాబు

**అమరావతి, జూలై 23 (వార్త వేదిక సూర్య):** దేశవ్యాప్తంగా ఉన్న ఎల్‌నినో ప్రభావంతో ఈసారి క్లిష్ట పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. తాగునీటికీ తీవ్ర సమస్యలు ఎదురుకావచ్చని హెచ్చరించారు. సంక్షోభాన్ని అధిగమించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, తాగునీటికి తొలి ప్రాధాన్యమివ్వాలని, పశుగ్రాసానికి కొరత రాకుండా చూడాలని, ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మంత్రులకు సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేసి ఎల్‌నినో సంక్షోభాన్ని అధిగమించేందుకు కృషి చేయాలన్నారు. గురువారం సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఎజెండా అంశాలపై చర్చ అనంతరం ఎల్‌నినోపై సీఎం మంత్రులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ విషయంలో ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ జోక్యం చేసుకుని.. పశ్చిమ గోదావరి జిల్లాలో 59శాతం లోటు వర్షపాతం ఉంటే 460 శాతం అధికంగా వరి విస్తీర్ణం జరిగినట్లు అధికారులు చూపుతున్నారని, ఇలాంటి పరిస్థితులను ఎలా అధిగమిస్తామని ప్రశ్నించారు. సీఎం స్పందిస్తూ.. ఇప్పటికే వేసిన వరిని బతికించేందుకు చర్యలు తీసుకుంటూనే అదనంగా ఎవ్వరూ వరి సాగు చేయకుండా చూడాలన్నారు. వర్షాభావంతో రైతులు నష్టపోకుండా సబ్సిడీపై సీడ్‌బాల్స్ మిగతా 2లో..

## భవిష్యత్ పోలీసింగ్‌కు బ్లూప్రింట్

- మారుతున్న నేరాల స్వరూపానికి అనుగుణంగా పోలీసు వ్యవస్థను పూర్తిగా ఆధునీకరించాలి
- టెక్ ఆధారిత దర్యాప్తు, సైబర్ నేరాల నియంత్రణ, మహిళల భద్రత, ఫోరెన్సిక్ సామర్థ్యాల పెంపు
- ఏపీ పోలీస్ రిట్రీట్2026 ముగింపులో సీఎం దిశానిర్దేశం

2 లో..

# యువత భవితే ముఖ్యం

- అదే మా ప్రాధాన్యం
- ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తాం
- ప్రశ్నపత్రాల లీకేజీ బాధ్యులకు త్వరితంగా,
- కఠినమైన శిక్షలు పడేలా చూస్తాం
- ఎక్స్‌లో ప్రధాని నరేంద్రమోదీ ప్రకటన
- నెలన్నర తర్వాత ప్రధాని స్పందించారు
- ఫాస్ట్‌ట్రాక్ కోర్టులున్నా లీకేజీలు జరుగుతున్నాయి
- కారణం.. ధర్మేంద్ర ప్రధాన్ అసమర్థత
- ఆయన రాజీనామా చేసే వరకూ కదిలేది లేదు
- ప్రజాగ్రహం మోదీ మీదకూ మళ్లుతోంది: సీజేపీ

**న్యూఢిల్లీ, జులై 23:** గత కొన్ని వారాలుగా దేశాన్ని కుదిపేస్తున్న నీట్ పేపర్ లీకేజీ, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఉద్యమంపై ప్రధాని మోదీ కీలక ప్రకటన చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీలకు బాధ్యులైన వారికి వీలైనంత త్వరగా కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ మేరకు గురువారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'మన యువత సంక్షేమం, భవిష్యత్తుకన్నా ముఖ్యమైనది ఏదీ లేదు. ఇదే మాకు అత్యంత ప్రాధాన్యం మిగతా 2లో..



# పార్లమెంటులో ప్రతిష్టంభన

- నీట్ లీకేజీపై చర్చపై కుదరని ఏకాభిప్రాయం
- ధర్మేంద్ర రాజీనామా చేయాల్సిందేనని పట్టు
- విపక్షాల పట్టుతో పార్లమెంట్ నేటికి వాయిదా
- పార్లమెంట్ వెలుపల పరస్పర నినాదాలు

**న్యూఢిల్లీ, జులై23:** పార్లమెంటులో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. గురువారం ప్రారంభమైన రెండు నిముషాలకే ఉభయ సభలు తొలుత 12గంటలకు వాయిదా పడ్డాయి. అనంతరం సమావేశమైనా సభలు సాగలేదు. ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేస్తేనే చర్చకు అంగీకరిస్తామని రాజ్యసభలో మల్లికార్జున ఖర్గే తెగేసి చెప్పారు. నీట్ పేపర్ లీక్ అంశంపై ప్రతిపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ నేటికి వాయిదా పడింది. రాజ్యసభను కూడా మధ్యాహ్నం మడు గంటల వరకూ వాయిదా మిగతా 2లో..




# విద్యార్థులకు మేమున్నాం..

- ప్రతిపక్షమంతా వారి వెంటే..
- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బాసట
- విద్యార్థులకు మద్దతుగా గాంధీ
- స్మృతివనంలో విపక్ష ఎంపీల ప్రదర్శన
- మోదీ.. యువత విజయాలను
- మీ ఖాతాలో వేసుకుంటారు
- వారిపై దాడికి బాధ్యత తీసుకోరా?
- ప్రధానిపై ధ్వజమెత్తిన ప్రియాంక



**న్యూఢిల్లీ, జూలై 23:** నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో ప్రభుత్వంపై పోరాటాన్ని ప్రతిపక్షం తీవ్రతరం చేసింది. దేశంలో విద్యార్థులు ఒంటరి వాళ్లు కాదని, ప్రతిపక్షమంతా విద్యార్థులకు అండగా ఉందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. రాహుల్ గాంధీతోపాటు కాంగ్రెస్, ఇండియా కూటమికి చెందిన ఎంపీలంతా ప్రశ్నపత్రం లీకేజీకి వ్యతిరేకంగా, విద్యార్థులకు మద్దతుగా న్యూఢిల్లీలోని గాంధీ స్మృతి వనంలో గురువారం ప్రదర్శన నిర్వహించారు. తెలుపు రంగు టీషర్ట్ ధరించిన రాహుల్ గాంధీ.. జాతీయ జెండా, రాజ్యాంగం ప్రతిని చేతితో పట్టుకొని ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. మిగిలిన ఎంపీలంతా కొవ్వొత్తుల ప్రదర్శనను తలపించేలా తమ సెల్‌ఫోనుల్లోని టార్చ్‌లైట్లను ఆన్ చేసి చూపించారు. నిజానికి ప్రతిపక్ష ఎంపీలంతా గురువారం మధ్యాహ్నం రాహుల్ గాంధీ నివాసంలో మిగతా 2లో..

# మహానగరంలో పేదోడికి ఇల్లు ఉండొద్దా?

## పేదలకు ఇళ్లు కడితే.. ఎందుకంత కడుపుమంట?

- పదేళ్లు చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే.. విష ప్రచారమా?
- కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూముల్లో పేదలకు వాటా ఇస్తే తప్పా?
- రూ.60లక్షల విలువైన ఇంటిని ఆరు లక్షలకే ఇస్తుంటే బీఆర్ఎస్‌కు కడుపుమంట
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను దగా చేసింది బీఆర్ఎస్
- ఇండ్ల కేటాయింపులో బడుగు బలహీన వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు
- బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, జులై 23 (వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ మహానగరం నడిబొడ్డులో పేదలకు గౌరవ ప్రదమైన సొంతింటిని అందించాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూసి బీఆరఎస్ నాయకత్వం తీవ్ర అసహనానికి గురవుతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. నిరుపేదలు నివసిస్తున్న ప్రాంతంలోనే వారి సొంతింటి కలను నెరవేర్చడానికి నియోజకవర్గాన్ని యనిట్‌గా తీసుకొని వారు నివసిస్తున్న ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నామని అన్నారు. ఈ ఇళ్ల కోసం స్థానికంగా అందుబాటులో ఉన్న మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా విసేవ వాట్సాప్ నెంబర్ (8096958096), వెబ్‌సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు, దరఖాస్తులు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. సమీక్ష అనంతరం మంత్రి మాట్లాడుతూ పదేళ్ల పాలనలో వారు చేయలేని పనిని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విష ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలని బీఆరఎస్ ప్రయత్నిస్తోంది. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆరఎస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో పేదల సొంతింటి కలను మిగతా 2లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA · TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 65
శుక్రవారం 24 జులై, 2026

# నేడు దేశవ్యాప్త ఆందోళనలు

- కాక్రోచ్ జనతా పార్టీ పిలుపు
- శాంతియుతంగా నిరసనలు తెలపాలని సూచన

న్యూఢిల్లీ, జులై23: నీట్ పేపర్ లీక్‌కు కేంద్రం బాధ్యత వహించాలంటూ ఉద్యమిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) 24న శుక్రవారం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చింది. ఇటీవలి జంతర్‌మంతర్'పార్లమెంటు ర్యాలీ సందర్భంగా యువతపై పోలీసుల కర్కశత్వాన్ని వ్యతిరేకిస్తూ ఈ నిరసనకు పిలుపునిచ్చినట్టు తెలిపింది. ఈ కార్యక్రమానికి కావాల్సిన అనుమతులు, ఇతర ఏర్పాట్లకు సిద్ధం కావాలని యువతను కోరింది. శాంతియుతంగానే నిరసనలు ఉండాలని కూడా సూచించింది. పేపర్ లీక్ అంశంపై చర్చకు తాము సిద్ధమని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ మరో నిరసన కార్యక్రమానికి సిద్ధం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నిరసన కార్యక్రమానికి కావాల్సిన అనుమతులు పొందేందుకు, ఏర్పాట్లు చేసేందుకు విద్యార్థి సంఘాలు, యత్ ఆర్గనైజేషన్లు కలిసి పనిచేయాలని సీజేపీ పిలుపునిచ్చింది. నీట్ పేపర్ లీక్ అంశంలో సీజేపీ డిమాండ్స్ గురించి ఈ నిరసనల్లో బహిరంగంగా చదవాలని పేర్కొంది. బాధితులకు సంఘీభావంగా ఇంక్విలాబ్ జిందాబాద్, భారత్ మాతాకీ జై వంటి నినాదాలు చేయాలని కూడా సూచించింది. నిరసనల్లో కేవలం సానుకూల నినాదాలను మాత్రమే చేయాలని చెప్పింది. ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దని పేర్కొంది. నిరసనకు అనుమతి ఉన్న ప్రాంతాలకే పరిమితం కావాలని, ట్రాఫిక్‌కు ఆటంకాలు లేకుండా చూసుకోవాలని సూచించింది. రెచ్చగొట్టే చర్యలకు స్పందించవద్దని కూడా పేర్కొంది. ఇక నీట్ ఉదంతంపై విచారణ కోసం కేంద్రం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. ఇదిలావుంటే సీజేపీ ఆందోళనల నేపథ్యంలో న్యూఢిల్లీ ట్రేడర్స్ అసోసియేషన్ (ఎన్‌డీటీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. ఆందోళనల తీవ్రత అధికంగా ఉన్న కన్నాట్ ప్లేస్ ప్రాంతంలో గురువారం సాయంత్రం 6:30కే దుకాణాలు, కార్యాలయాలు మసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. అందుకు యజమానులు సహకరించాలని కోరింది. ఎన్‌డీటీఏ ఆదేశాలను ఆమఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఎక్స్‌లో పోస్టు చేశారు. సాయంత్రం 6:30 గంటలకే దుకాణాలు మసేయమనడం, జంతర్‌మంతర్ వద్ద పోలీసులను మోహరించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై కేంద్రం మరోసారి బల ప్రయోగం చేయాలని చూస్తోందని ఆరోపించారు.

# నేడు విద్యాసంస్థల బంద్

హైదరాబాద్, జులై 23 (వార్త వేదిక సూర్య): నీట్ పేపర్ లీకేజీలు, పరీక్షల నిర్వహణలో వరుస వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో విద్యార్థి సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చాయి. దీంతో హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లోని పాఠశాలలు శుక్రవారం సెలవు ప్రకటించాయి. జీహెచ్‌ఎంసీ పరిధిలో దాదాపు 3,500 ప్రైవేటు పాఠశాలలు ఉండగా సగానికి పైగా సెలవు ప్రకటించాయని తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి తెలిపారు. ప్రైవేటు జూనియర్, డిగ్రీ కాలేజీలు సైతం సెలవు ప్రకటించాయి. బంద్ పిలుపు నేపథ్యంలో జేఎన్‌టీయూ, ఉస్మానియా, కాళోజీ వర్సిటీలఆధ్వర్యంలో శుక్రవారం జరగాల్సిన పరీక్షలు వాయిదా పడ్డాయి. ఈ పరీక్షలను ఎప్పుడు నిర్వహించేదీ త్వరలో ప్రకటిస్తామని ఆయా వర్సిటీలు తెలిపాయి. ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఏఐఎఫ్‌డీఎస్, ఏఐఎస్‌బీ, ఏఐపీఎస్‌యూ తదితర విద్యార్థి సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి.

# గ్లోబరీనా కేటీఆర్ బినామీ!

(మొదటి పేజీ తరువాయి)

ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. అతి తెలివి తేటలతో ఏదిపడితే అది మాట్లాడతానంటే నడవదని హరీశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆరఎస్ నేతలు కన్నెపెల్లి పంపు హౌజ్ గురించి మాట్లాడుతున్నారని... మేడిగడ్డ గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. మేడిగడ్డ గురించి మాట్లాడితే ప్రజలు చెప్పుతో కొడతారని మండిపడ్డారు. మేడిగడ్డ కట్టింది, కూల్చింది బీఆరఎస్ వాళ్లే అని వ్యాఖ్యానించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అయిపోయే వరకూ ఎమ్మెల్యేలను గ్రామాల్లోనే ఉండమని చెప్పానని ముఖ్యమంత్రి అన్నారు. సర్ నాయకులకు సంబంధించింది కాదని, ప్రజలకు సంబంధించిందని స్పష్టం చేశారు. 'తెలిసీ తెలియక నాకు రెండు ఓట్లు ఉన్నాయని అంటున్నారు. కలెక్టర్ అనుమతి తీసుకొని నా గ్రామంలో ఉన్న ఓటును కొడంగల్‌కు మార్చుకున్నాను. గతంలో కొడంగల్ ప్రాంతం కర్ణాటకలోని జిల్లాలో ఉండేది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు చేసినప్పుడు కొడంగల్ పాలమరులోకి వచ్చిందని చెప్పారు. బీజేపీ కుట్రపూరితంగా ఓట్లను తొలగించే అవకాశముందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. గ్రావిణ ప్రాంతంలో అమాయకుల ఓట్లు పోయే అవకాశముందన్నారు. సర్ ఉద్దేశం ప్రక్షాళన అని.. కుట్రపూరితంగా సర్‌ను వాడుతున్నారని ఆరోపించారు. సర్ పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే అని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు పోతే.. కాంగ్రెస్ ఓట్లు పోయినట్టే అని అన్నారు. అవగాహన లేకపో వడం, సరైన సమయంలో



స్పందించకపోవడం వల్ల ఓట్లు పోయే అవకాశముందన్నారు. 'ఓటుహక్కు లేకపోతే పథకాలు పోతాయి.. ఓటుహక్కు లేకపోతే ఆధార్ పోతుంది. ఓటుహక్కు లేకపోతే గుర్తింపే ఉండదు... ఓటుహక్కు లేకపోతే సంక్షేమం రాదు' అని అన్నారు. బీజేపీలో అంతర్గత కలహాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ నాయకులకు ఒకరంటే ఒకరికి పడదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు ఎక్కడుంటాయో బీజేపీకి తెలుసని వెల్లడించారు. చిన్నచిన్న కారణాలతో ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షలు ఇవ్వాలని డిసైడ్ అయిందని చెప్పారు. బీఆరఎస్ నేతలు.. బ్రోకర్లకు అమ్ముకొని దళారీ వ్యవస్థ తెచ్చారని మండిపడ్డారు. 'మేం ఏం చేస్తున్నామో అదే చెప్తున్నాం' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 శాతం ఎసఐఆర్ పూర్తయిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రక్షాళన పేరుతో ఓట్లు తొలగించే అవకాశం ఉందని.. అలా జరగకుండా ఉండేందుకు బీఎల్‌వోలను పెట్టామన్నారు. ఓట్లు లేకుంటే ప్రభుత్వ పథకాలు ఎలా వస్తాయని సీఎం ప్రశ్నించారు. గతంలో జీహెచఎంసీ పరిధిలో ఉన్న ఆంధ్ర ఓట్లన్నీ తొలగించారు. కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళితే.. జీహెచఎంసీ కమిషనర్‌పై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా బాగా పనిచేస్తోంది.. చాలా ఆస్తులు స్వాధీనం చేసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు. ఆ ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతికి పాల్పడినందుకే హరీశ్‌రావుకు కొన్నాళ్లు మంత్రి పదవి ఇవ్వకుండా కేసీఆర్ పక్కన పెట్టారు. గత ప్రభుత్వంలో ఇంటర్ పేపర్ల మల్యాంకనంలో జరిగిన తప్పిదాలతో 27 మంది విద్యార్థులు బలయ్యారు. గ్లోబరీనా సంస్థ విషయంలో కేటీఆర్ నిజాయతీ నిరూపించుకోవాలన్నారు. విద్యార్థుల మృతికి కారణమైన ఆయన క్షమాపణ చెప్పాలి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు బీఆరఎస్ ఎందుకు డిమాండ్ చేయలేదని అన్నారు. పేదలకు ఇచ్చే ఇళ్లను బీఆరఎస్ నేతలు దళారులకు అమ్ముకున్నారు. జన్వాడ ఫాంహౌస్ భూములపై కేటీఆర్ విచారణ కోరాలి. మేం అధికారంలోకి వచ్చాకే ఇందిరాపార్కు వద్ద ధర్నా చౌక్‌ను తిరిగి ఓపెన్ చేశాం. నాడు వాళ్లు మసిన ధర్నా చౌక్‌లోనే కేటీఆర్ ధర్నా చేస్తామంటున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు.

# ఎల్‌నినో ప్రభావం తీవ్రమే

(మొదటి పేజీ తరువాయి)

అందించే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారు. గోదావరి-కావేరి అనుసంధానంపై కేంద్రం సానుకూలంగా ఉందని, ఏపీ, కర్ణాటక, తమిళనాడుతో పాటు తెలంగాణకూ ఎంతో ప్రయోజనమని సీఎం వివరించారు. బనకచర్ల మీదుగా గోదావరి-కావేరి లింక్‌తో తమిళనాడు, కర్ణాటక ప్రాంతాల్లో ఘర్షణ వాతావరణం తగ్గడంతో పాటు తమిళనాడులో తాగునీటి సమస్యకు చెక్ పెట్టొచ్చని తెలిపారు. పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి మూడు ప్రతిపాదనలపై క్యాబినెట్‌లో చర్చ జరిగింది. పొగాకు రైతులకు రూ.60 వేలు వడ్డీ లేని రుణం ఇవ్వడం.. లోగ్రేడ్ రకానికి పొగాకు బోర్డు నుంచి వయబిలిటీ గ్యాప్ ఫండ్ (వీజీఎఫ్) ఇవ్వడం.. ఆథరైజ్డ్ క్రాప్ (నిర్దేశిత విస్తీర్ణంలో పొగాకు సాగు) వేసిన వారికి ఆర్థిక సాయం చేయాలన్న ఈ మూడు ప్రతిపాదనల కంటే.. వారి రుణాలను రీషెడ్యూల్ చేస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుందని కొందరు మంత్రులు సూచించారు. వీటిలో రైతులకు ఏది ఉపయుక్తంగా ఉంటుందో పరిశీలించాలని సీఎం కోరారు. పొగాకు బోర్డు అధికారులు శుక్రవారం వస్తున్నారని, వారితో చర్చల అనంతరం దీనిపై మరింత స్పష్టత వస్తుందని అన్నారు. చేనేత కార్మికులకు నేతన్న భరోసాపైనా చర్చ జరిగింది. గతంలో ఎంత మందికి నేతన్న భరోసా ఇచ్చారని మంత్రి సత్యకుమార్ అధికారులను ప్రశ్నించారు. 73 వేల మందికి ఇచ్చామని వారు చెప్పగా.. ఈసారి సంఖ్య ఎందుకు తగ్గిందని మంత్రి అడిగారు. వారిలో అనర్హులను ఏరివేశామని.. అర్హులైన 52 వేల మందికి నేతన్న భరోసా ఇస్తున్నామని అధికారులు తెలిపారు. దీపం-2 కింద 4 నెలలకోసారి ఒకే రోజు లబ్ధిదారులకు డబ్బులు వేసేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం తెలిపారు. పోలవరం ప్రాజెక్టు వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తవుతుందని.. గోదావరి పుష్కరాల ప్రారంభం రోజే ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తే ఎలా ఉంటుందని మంత్రులను సీఎం అడిగారు. విడివిడిగా చేస్తేనే బాగుంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మళ్లీ ఆలోచించి నిర్ణయిద్దామని సీఎం చెప్పారు. ఆగస్టు 1న భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధాని వస్తున్నందున ఉత్తరాంధ్ర జిల్లాల్లో పింఛన్లను ఒక రోజు ముందే ఇచ్చేసి.. పూర్తిగా ప్రధాని పర్యటనలో నిమగ్నం కావాలని మంత్రులను కోరారు. ఉత్తరాంధ్ర ఆశలకు రెక్కలు కల్పించామన్న చంద్రబాబు.. ఇక ఆ ప్రాంతంలో వెనుకబాటుతనం ఉండకూడదని స్పష్టం చేశారు. భోగాపురం విమానాశ్రయం గేమ్ చేంజర్ అని.. ఏఐజీ ఆస్పత్రి, డేటా సెంటర్లు, ఆర్సెలార్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్.. ఇలా ఎన్నో పరిశ్రమలు ఉత్తరాంధ్ర రూపురేఖలను మార్చనున్నాయన్నారు. ఆగస్టు చివరి వారంలో మదనపల్లెలో ఉద్యానవన హబ్‌ను ప్రారంభిస్తామని సీఎం ప్రకటించారు. 3168 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై మరింత అధ్యయనం చేయాలని చంద్రబాబు ఆదేశించారు. ఎజెండాలోని ఈ అంశాన్ని వాయిదా వేశారు. మరో రెండు అంశాలనూ వాయిదా వేశారు




## భవిష్యత్ పోలీసింగ్‌కు బ్లూప్రింట్

అమరావతి, జూలై 23(వార్త వేదిక సూర్య): మారుతున్న నేరాల స్వరూపానికి అనుగుణంగా రాష్ట్ర పోలీసు వ్యవస్థను పూర్తిగా ఆధునీకరించాలని సీఎం చంద్రబాబు సూచించారు. టెక్నాలజీ అధారిత దర్యాప్తు, సైబర్ నేరాల నియంత్రణ, మహిళల భద్రత, ఫోరెన్సిక్ సామర్థ్యాల పెంపు, ప్రజలకు మరింత చేరువయ్యే పోలీసింగ్.. ఇవే భవిష్యత్ పోలీసింగ్‌కు మూల సూత్రాలని స్పష్టం చేశారు. విజయవాడలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఏపీ పోలీస్ రిట్రీట్-2026 ఫ్యూచర్ పోలీసింగ్ కాన్ఫరెన్స్ ముగింపు సమావేశానికి ఆయన హాజరయ్యారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా ఏ పార్టీకి చెందినవారు తప్పుచేసినా కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ప్రతిపక్షం బరితెగింపును అడ్డుకోకపోతే శాంతిభద్రతలను కాపాడలేమన్నారు.

### ఇన్విజిబుల్ పోలీస్.. విజిబుల్ పోలీసింగ్

గత రెండు దశాబ్దాల్లో నేరాల తీరు పూర్తిగా మారిపోయిందని చంద్రబాబు అన్నారు. సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం, విద్వేషం, అశాంతిని రెచ్చగొట్టే ప్రయత్నాలు పెరిగాయని పేర్కొన్నారు. సంప్రదాయ పోలీసింగ్‌తో పాటు టెక్నాలజీ అధారిత పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వాల్సిన సమయం వచ్చిందన్నారు. ఇన్విజిబుల్ పోలీస్.. విజిబుల్ పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ప్రజలతో పోలీసులు స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, నేరస్థుల విషయంలో మాత్రం కఠినంగా ఉండాలని, ప్రజల్లో పోలీసులపై విశ్వాసం పెరగడమే సమర్థ పోలీసింగ్‌కు కొలమానమని పేర్కొన్నారు.

### ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే కుట్రలు

ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేందుకు కొన్ని రాజకీయ పార్టీలు నేరాలు చేయడానికి కూడా వెనుకాడటం లేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పాస్టర్ ప్రవీణ్ ఘటనపై జరిగిన దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు నాలుగైదు రోజులు పట్టిందన్నారు. ఇలాంటి ప్రచారాలను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పోలీసు వ్యవస్థ పెంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. భవిష్యత్ సవాళ్లకు సిద్ధమయ్యేలా పోలీస్ వ్యవస్థను సాంకేతికంగా, నిర్మాణాత్మకంగా, కార్యాచరణపరంగా సమూలంగా మార్చుకోవాల్సిందేనని స్పష్టం చేశారు.

# సకాలంలో యూనిఫామ్‌లు

హైదరాబాద్ ప్రతినిధి, జులై23 (వార్త వేదిక సూర్య): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే యనిఫామ్‌ల నాణ్యతలో రాజీపడబోమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పంపిణీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల యనిఫామ్‌లపై అధికారులతో సీఎం సవిక్షించారు. విద్యార్థుల యనిఫామ్‌లు త్వరగా సర ఫరా చేసేలా సంస్థలపై ఒత్తిడి తేవాలి. ఆగస్ట్ 15 నాటికి విద్యా ర్థులకు వాటిని అందించాలన్నారు. ఆ తర్వాత ప్రతి విద్యార్థి నుంచి అభిప్రాయాన్ని సేకరించాలి. ఆ అభిప్రాయాల ఆధారం గా వచ్చే ఏడాది యనిఫామ్‌లు పంపిణీ చేయాలి. గత ప్రభుత్వ హయాంలో ఈ విషయంలో అడ్డగోలుగా వ్యవహరించారు. పేద పిల్లల కోసం పనిచేస్తున్నామన్న దృష్టితో అధికారులు పని చేయాలి. వచ్చే ఏడాది జూన్ 2 నాటికే విద్యార్థులకు యూని ఫామ్‌లు అందేలా కార్యాచరణ రూపొందించాలని రేవంత్ ఆదేశించారు. ఇదిలావుంటే క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమి) పరిధిలో తాగునీటి సరఫరాకు సంబంధించి సమగ్ర తాగు నీటి సరఫరా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జీహెచ్ ఎంసీ, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లతో పాటు విలీన మున్సిపాలిటీల్లోనూ తాగు నీటి సరఫరాలో ఏకరూపత ఉండాలని చెప్పారు. రానున్న 50 ఏళ్ల అవసరాల కు తగినట్లు మాస్టర్ ప్లాన్ ఉండాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. హైదరాబాద్ మహానగర తాగునీటి సరఫరా, సీవరేజీ బోర్డు పరిధిలోని పనులపై ముఖ్యమంత్రి ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో సవిక్ష నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం నెలకొనడంతో తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. హైదరా బాద్ చుట్టూ ఉన్న తాగునీటి వనరులను అనుసంధానించా లని చెప్పారు. తేల్చిచెప్పారు. సమీక్షలో మున్సిపల్ వ్యవహారాల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయష్ రంజన్ గారు, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్ , జల మండలి ఎండీ కె అశోక్ రెడ్డి , జేఎండీ మయాంక్ మిట్టల్ పాల్గొన్నారు.

## నేటి తరానికి తగ్గుతున్న ఓపిక

(మొదటి పేజీ తరువాయి)

కీలక వ్యాఖ్యలు చేసింది. మారుతున్న సమాజంలో ఇలాం టి కేసులు వెలుగు చూస్తున్నాయి. నేటి తరానికి ఓపిక తక్కువ. సమస్యలకు తక్షణ పరిష్కారాలు కావాలని వారు కోరుకుంటు న్నారు. వ్యక్తిగత చట్టాలకు సంబంధించిన పలు కేసులు భవిష్యత్తులో కోర్టుల ముందుకు వస్తాయని జస్టిస్ సుందరేశ్ అన్నారు. ఇక ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనలర్ తుషార్ మెహతా తన వాదనలు వినిపిస్తూ సమాజిక మాధ్యమాల ద్వారా ప్రస్తుత తరానికి అధిక సమాచారం అందుబాటులో ఉందన్నారు. కానీ జ్ఞానం మాత్రం లేదని వ్యాఖ్యానించారు. వాట్సాప్‌లో షేర్ చేస్తున్న సమాచారమే జ్ఞానంగా చెలామణీ అవుతోందని జస్టిస్ వరాలె ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. 'హనీమన్‌కు వెళ్లే భర్త తన వెంట బాడీ గార్డులను కూడా తీసుకెళ్లినట్టు చెప్పే కామెడీ రీల్స్ వస్తున్నాయి. భార్యాభర్తల మధ్య ఒకప్పుడున్న పరస్పర విశ్వాసం క్రమంగా తగ్గిపోతోం ది. గతంలో ఇలాంటి సందర్భాల్లో ఉమ్మడి కుటుంబాలు భా ర్యాభర్తల సమస్యలను మెరుగ్గా పరిష్కరించేవి' అని సొలిసిటర్ జనరల్ మెహతా చెప్పారు. ఇందుకు ధర్మాసనం స్పందిస్తూ.. 'విరు ఉమ్మడి కుటుంబంలోని వారైతే అసంతృప్తిని ఎదుర్కోవ డం, సర్దుకుపోవడం అలవాటు అవుతుంది. చిన్న కుటుంబా ల్లోని వారు ఏదైనా తక్కువైతే మారాం చేస్తారు' అని వ్యాఖ్యా నించింది. చిన్న కుటుంబాల కారణంగా జనాల్లో డిప్రెషన్ పెరుగుతోందన్న నివేదికలు కూడా ఉన్నాయని మెహతా చెప్పారు.

## పార్లమెంటులో ప్రతిష్టంభన

(మొదటి పేజీ తరువాయి)

పడింది. నీట్ పేపర్ లీక్ ఉదంతానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం ప్రారంభించాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని పట్టుబట్టాయి. ఈ క్రమంలో సభ పలుమార్లు వాయిదా పడింది. పేపర్ లీక్ జరిగినట్టు ప్రభుత్వం అంగీకరిస్తే వెంటనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ డిమాండ్ చేశారు. రూల్ 267 కింద చర్చ చేపట్టాలని కోరుతుంటే ప్రభుత్వం అంగీకరించట్లేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని కేంద్రం అవమానించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తరువాతే తాము ఏ చర్చకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల తీరుపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. నీట్‌పై చర్చ నుంచి తప్పించుకోవాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని ఆరోపించారు. చర్చ ముందు షరతులు పెట్టడం భావ్యం కాదని అన్నారు. ఈ అంశంపై తన వాదన వినిపించే హక్కు ప్రభుత్వానికి కూడా ఉంటుందని అన్నారు. ఇదిలావుంటే పార్లమెంట్ వెలుపల విపక్షాలు, బిజెపిలు పరస్పర ఆందోళనలకు దిగారు. నిరసలనతో హోరెత్తించారు. కాంగ్రెస్ ఇండియా కూటమి ఒకవైపు, ఎన్‌డిఎ నేతలు మరో వైపు నిలబడి నినాదాలు చేశారు.

# మహానగరంలో పేదోడికి ఇల్లు ఉండొద్దా?

(మొదటి పేజీ తరువాయి)

నెరవేర్చలేక పోయింది. నగరంలోనే పుట్టి పెరిగి అక్కడే జీవిస్తున్న నిరుపేద కుటుంబాలకు నగర నడిబొడ్డులో సొంతింటిని సమకూర్చవలసిన బాధ్యతను విస్మరించి, వారిని నగరానికి దూరంగా నెట్టివేసింది. ఉద్యోగాలు, ఉపాధి, పిల్లల చదువులు, వైద్య సౌకర్యాలకు దూరంగా 30?40 కిలోవిటర్ల దూరంలో కనీస వసతులు కల్పించకుండా అరకొరగా ఇళ్లను నిర్మించి అదే పేదల సంక్షేమమని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రజా ప్రభుత్వం పేదోడు కూడా హైదరాబాద్ నడిబొడ్డులోనే గౌరవంగా జీవించాలనే భావనతో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రభుత్వ భూములను ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తూ పేదలకు శాశ్వత భరోసా కల్పించే చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటే దానిపైనా బీఆరఎస్ విషప్రచారం చేస్తోంది.పేదోడు హైదరాబాద్‌లో ఉండకూడదా? నగరంలో అత్యంత విలువైన ప్రభుత్వ భూములలో పేదలకు ఇళ్లు నిర్మించకూడదా? ప్రభుత్వ భూములు కొద్దిమంది కోసం మాత్రమేనా? పేదల కోసం వినియోగిస్తే ఎందుకింత కడుపుమంటని అన్నారు. పేదోడిపై తుపాకి పెట్టి రాజకీయాలు చేయాలనుకోవడం అత్యంత దుర్మార్గం. బీఆరఎస్ చేస్తున్న విష ప్రచారాలను, కపట నాటకాలను హైదరాబాద్ మహానగర ప్రజలు గమనించాలి, పేదల సంక్షేమాన్ని అడ్డుకునే రాజకీయాలను తిప్పికొట్టాలన్నారు. హైదరాబాద్‌లో సొంత ఇల్లు లేని మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటు ధరలో నాణ్యమైన గృహాలను అందించడమే లక్ష్యం. గతంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఇందిరమ్మ టవర్స్ గా మార్చి విక్రయిస్తారన్న ప్రచారం పూర్తిగా అవాస్తవం. ప్రభుత్వం ప్రకటించిన మార్గదర్శకాల ప్రకారమే ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం జరుగుతుందన్నారు. లబ్ధిదారుల విద ఆర్థిక భారం తగ్గించడానికి ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ ఇస్తోంది. ఇది అమ్మకం కాదు, ప్రభుత్వ ఆర్థిక సహకారం. లబ్ధిదారుడి వాటా అన్ని ప్రాంతాల్లో రూ.6 లక్షలు మాత్రమే. ఎ'లాట్ల మార్కెట్ విలువ తొలి విడతలో ప్రారంభించనున్న 16 నియోజకవర్గాలలో రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉంటుందన్నారు. క్యూర్ పరిధిలో తొలి విడతగా ప్రయోగాత్మకంగా నిర్మించే ఇందిరమ్మ ఇళ్లలో యాజమాన్య హక్కుల రిజర్వేషన్‌కు సంబంధించి ఎస్సీలకు 14 శాతం, ఎస్టీలకు 5శాతం, బీసీలకు 16 శాతం, దివ్యాంగులకు 5 శాతం , ప్రభుత్వ అవుట్ సోర్సింగ్, 4వ తరగతి ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులకు 10 శాతం చొప్పున మొత్తం 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నాం. ఈ 50 శాతం రిజర్వేషన్లలో కూడా 30 శాతం మహిళలకే కేటాయిస్తున్నాం. మిగిలిన 50 శాతం వాటా జనరల్ కేటగిరీలో కేటాయిస్తాం. పేద మధ్యతరగతి ప్రజల విద బిఆరఎస్ కు... ఆ పార్టీ లోని దొరలకు ఏ మాత్రం అభిమానం, ప్రేమ ఉంటే విష ప్రచారాన్ని మానుకుంటారని ఆశిస్తున్నాను. ఈ విష ప్రచారాన్ని ఇదేవిధంగా కొనసాగిస్తే జూబ్లీ హిల్స్, కంటోన్మెంట్ ఉప ఎన్నికలలో పట్టిన గతే రాష్ట్ర వ్యాప్తంగా పడుతుందన్నారు.

# యువత భవితే ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

కలిగిన అంశం. యువత భవిష్యత్తుకు నష్టం చేసే ప్రయత్నాలు చేసే వారిని ఉపేక్షించేది లేదు' అని మోదీ పేర్కొన్నారు. పేపర్ లీకేజీలకు సంబంధించి అవసరమైన చర్యలన్నింటినీ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు ప్రధాని వెల్లడించారు. విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షించటానికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల్లో ఇదొక ముఖ్యమైన అంశమని పేర్కొన్నారు. ప్రధాని ప్రకటనపై సీజేపీ అధికార ప్రతినిధి అశుతోష్ రంకా స్పందిస్తూ.. 'నెలన్నరగా జరుగుతున్న నిరసనల తర్వాత మొత్తానికి ప్రధాని ఈ విషయాన్ని పట్టించుకున్నారు. బహుశా ఆయన విదేశీ పర్యటనలు పూర్తయి భారత్‌కు వచ్చినట్లున్నారు. ఏదేమైనా ఇదొక మంచి పరిణామమే. కానీ, ఇప్పటికే జరిగిన పేపర్ లీకేజీలకు సంబంధించిన బాధ్యులకు మీరు ఏ శిక్షలు విధించారు? గాయం అయిన తర్వాత మందు రాయటం ఒకటైతే.. అసలు గాయం కాకుండా చూడటం మరొకటి. వ్యవస్థను నడుపుతున్న వాళ్లు అసమర్థులు, నిజాయితీ లేని వారు కాబట్టి గాయాలు పునరావృతమవుతున్నాయి. కాబట్టి, ఈ చర్యలు ఎంతమా త్రం సరిపోవు' అని పేర్కొన్నారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు సమస్యకు పరిష్కారం కాదన్నారు. 'దేశంలో ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఉన్నా పేపర్ లీకేజీలు జరుగుతున్నాయి.. దానికి కారణం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అసమర్థత. ఎటువంటి లోపాలకు తావు లేని సమర్థమైన పరీక్షల వ్యవస్థను నెలకొల్పటంలో ఆయన విఫలమయ్యారు. ఈ దేశ యువత ఒకే ఒక్కటి డిమాండ్ చేస్తోంది.. అది జవాబుదారీతనం మాత్రమే' అని తెలిపారు. ప్రధాని మోదీ ప్రకటన.. అసలు డిమాండ్ల నుంచి దృష్టి మళ్లించే యత్నమని, దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుపై అది ఒక క్రూరమైన జోక్ అని ఆరోపించారు. తాము సుదీర్ఘమైన న్యాయప్రక్రియలను కోరుకోవటం లేదని, తక్షణ న్యాయాన్ని, జవాబుదారీతనాన్ని అడుగుతున్నామని.. ధర్మేంద్రప్రధాన్‌పై చర్యలు తీసుకోవటంతో దానిని ప్రారంభించాలని అశుతోష్ రంకా డిమాండ్ చేశారు. విద్యామంత్రి రాజీనామా చేసేంతవరకూ తాము జంతర్‌మంతర్ నుంచి కదిలేది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రజాగ్రహం మోదీ మీదకు కూడా మళ్లుతోందని, పేపర్ లీకేజీలను, విద్యార్థుల నిరసనను ఆయన ఎందుకు పట్టించుకోలేదని నినాదాలు ఇస్తున్నారని అశుతోష్ రంకా పేర్కొన్నారు.

# విద్యార్థులకు మేమున్నాం..

(మొదటి పేజీ తరువాయి)

సమావేశమయ్యారు. ఆ వెంటనే పోలీసులు రాహుల్ ఇంటి చుట్టూ బ్యారికేడ్లు ఏర్పాటు చేశారు. తామంతా గాంధీ స్మృతి వనానికి వెళుతున్నామని ఆ సమావేశం అనంతరం రాహుల్ హఠాత్తుగా ప్రకటించారు. రాహుల్ గాంధీ ఇంటి నుంచి కిలో మీటరు దూరంలో ఉన్న గాంధీ స్మృతివనానికి ఎం పీలంతా మూడు బస్సుల్లో బయలుదేరారు. ఈ ప్రయత్నాన్ని తొలుత అడ్డుకున్న పోలీసులు తర్వాత అనుమతించారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వల్ల ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులను స్మరించుకునేందుకు, జంతర్‌మంతర్ వద్ద జరిగిన అల్లర్లలో గాయపడిన విద్యార్థులకు సంఘీభావం తెలిపేందుకు ఈ ప్రదర్శన చేపట్టినట్టు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అలాగే, దేశంలోని విద్యార్థులు ఒంటరి వాళ్లు కాదని, ప్రతిపక్షమంతా విద్యార్థులకు అండగా ఉందని, వారి డిమాండ్లకు మద్దతు పలుకుతోందని రాహుల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇక యువత ఏ విజయం సాధించినా తన ఖాతాలో వేసుకునే ప్రధాని.. విద్యార్థులపై దాడులకు కూడా బాధ్యత వహించాలని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా డిమాండ్ చేశారు. గురువారం పార్లమెంట్ ఆవరణలో ఆమె మీడియాతో మాట్లాడారు. విద్యార్థులను తాను ఎంతో ప్రేమగా చూసుకుంటానని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే ప్రధాని.. వారిపై బాష్పవాయువు ప్రయోగించి, లాఠీచార్జి ఎలా చేయించారని ప్రశ్నించారు.






## మధుర నగర లో మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ పర్యటన

**సికింద్రాబాద్, జూలై 23(వార్త వేదిక సూర్య)**

ప్రజల సమస్యలను పరిష్కరించడమే నా ధ్యేయమని బౌద్ధనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని మధురనగర్ లో పర్యటించి అక్కడున్నపస్తి వాసులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్య ఉన్నదని తమ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను వీలైనంత తొందరగా పరిష్కారం చేస్తున్న అని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఏ సమస్య అయినా నా దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్ నాయుడు, ఆంజనేయులు, వినోద్,వాటర్ వర్స్ ఎఈ సలీం పాల్గొన్నారు.

## విలేఖరులపై దాడి అంటే ప్రజాస్వామ్యంపై దాడే

**- మీడియాపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి: టీయూడబ్ల్యూజే**

**రాజేంద్రనగర్, జులై 23 ( వార్త వేదిక సూర్య ) :**







విధి నిర్వహణలో ఉన్న విలేఖరులపై దాడులు చేయడం అత్యంత దారుణమని, మీడియాపై చేయి వేయడం అంటే ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్లేనని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే-హెచ్ 143) రంగారెడ్డి జిల్లా నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. జిల్లా అధ్యక్షుడు ఉపరి శేఖర్ సాగర్, ప్రధాన కార్యదర్శి గాదం రమేష్, కోశాధికారి పి. వెంకటేష్ మాట్లాడుతూ.. హైదరా బాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితులను కవర్ చేస్తున్న మీడియా ప్రతినిధులపై రాళ్లతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆందోళనలు, నిరసనలు ప్రజాస్వామ్య హక్కులే అయినప్పటికీ, వాటిని కవర్ చేస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం ఏ విధంగానూ సమర్థనీయం కాదన్నారు. ప్రజలకు నిష్పాక్షికంగా సమాచారం అందిస్తూ ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధిగా నిలిచే మీడియాపై దాడులు జరగడం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా స్వేచ్ఛను హరించే ఇటువంటి చర్యలను సహించబోమని హెచ్చరించారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి అరెస్ట్ చేయడంతో పాటు, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసు కోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విలేఖరుల భద్రతకు ప్రభుత్వం పూర్తి హామీ ఇవ్వాలి. మీడియాపై దాడులు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలి అని టీయూడబ్ల్యూజే నాయకులు

## ఆదర్శ కాలనీలో మహిళా భవన నిర్మాణానికి శుభారంభం

**- స్లాబ్ పనులకు పూజలు నిర్వహించిన మహిళా సమాఖ్య సభ్యులు**

**రాజేంద్రనగర్, జులై 23 ( వార్త వేదిక సూర్య ) :**



మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీలో నిర్మాణంలో ఉన్న మహిళా భవనానికి స్లాబ్ వేస్తున్న సందర్భంగా కాలనీ మహిళా సమాఖ్య ప్రతినిధులు, మహిళా సంఘం సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యకలాపాలు మరియు సామాజిక సేవా కార్యక్రమాలకు ఈ మహిళా భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళల ఐక్యతకు, సాధికారతకు ఈ భవనం ఒక వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

భవన నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, నిర్మాణ పనులు త్వరగా పూర్తై ప్రజలకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య ప్రతినిధులు, మహిళా సంఘం సభ్యులతో పాటు బీఆర్ఎస్ నాయకులు అకేం రాఘవేందర్ యాదవ్, గుమ్మడి మైసి రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో విద్యార్థులపై కేంద్రం అణచివేతకు నిరసన..

**- నేడు ఇందిరా పార్క్‌లో బీఆర్ఎస్‌వీ భారీ ధర్నా.. ముఖ్య అతిథిగా కేటీఆర్**

**రాజేంద్రనగర్, జులై 23 ( వార్త వేదిక సూర్య ) :**



ఢిల్లీలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువతపై కేంద్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులు, దౌర్జన్యాలు, అణచివేత చర్యలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (బీఆర్ఎస్‌వీ) రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు శ్రీకారం చుట్టింది. విద్యార్థుల హక్కులు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం శుక్రవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నాయకులు వెల్లడించారు. ఈ నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకా నున్నారు. విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, విద్యార్థి ఉద్యమాలకు సంఘీభావం తెలియజేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని బీఆర్ఎస్‌వీ పేర్కొంది. ఈ సందర్భంగా కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్‌వీ నాయకుడు యాదగిరి భాస్కర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో విద్యార్థులు తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కాలరాయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. విద్యార్థుల గొంతు నొక్కే ప్రయత్నాలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అణచివేత ధోరణి సిగ్గుచేటని విమర్శించారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థులపై కేసులు నమోదు చేయడం, అరెస్టులు చేయడం, భయభ్రాంతులకు గురిచేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఇందిరా పార్క్‌లో జరిగే ఈ నిరసన కార్యక్రమానికి కాటేదాన్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్‌వీ నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, యువకులు, విద్యార్థులు మరియు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని యాదగిరి భాస్కర్ కోరారు. విద్యార్థుల భవిష్యత్తు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జరిగే ఈ ఉద్యమానికి ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి: ఏఐఎస్ఎఫ్ డిమాండ్




**'హలో విద్యార్థి.. చలో కలెక్టరేట్' కార్యక్రమం దిగ్విజయం**

**రాజేంద్రనగర్, జులై 23 ( వార్త వేదిక సూర్య ) :**

రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లాలో చేపట్టిన 'చలో కలెక్టరేట్' కార్యక్రమం గురువారం విజయవంతమైంది. ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్ ఆధ్వర్యంలో విద్యార్థులు కలెక్టరేట్ ఎదుట భారీ ఆందోళన నిర్వహించారు. "హలో విద్యార్థి.. చలో కలెక్టరేట్" అనే నినాదంతో విద్యార్థులు, నాయకులు కదలివచ్చి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్, కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పూర్తిగా గాలికి వదిలేసిందని మండిపడ్డారు. విద్యారంగంలోని సమస్యల పరిష్కారం కోసం వారు ప్రధానంగా పలు డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడతల వారీగా కాకుండా ఒకేసారి విడుదల చేయాలి. బకాయిలు రాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొంది. సంక్షేమ హాస్టళ్లను అద్దె భవనాల్లో కాకుండా, వెంటనే సొంత భవనాలు నిర్మించి నిర్వహించాలి. విద్యాశాఖలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్-టీచింగ్ మరియు ఎంఈఓ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి.

ప్రభుత్వం స్పందించి ఈ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ?ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, పత్లావత్ ఆకాష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు భుక్యా వినోద్ నాయక్, జిల్లా నాయకురాలు పార్వతి, మండల నాయకులు జూనొతల భాను ప్రకాష్, ఆందోజు నిఖిల్, వెంకట్ దుర్గా ప్రసాద్, చందు, క్రిష్, అరవింద్, మధు, హర్షిత్, గణేష్‌లతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా సవరణలో ప్రజలకు బీఆర్ఎస్ నాయకుల అండ

**రాజేంద్రనగర్, జులై 23 ( వార్త వేదిక సూర్య ) :**



ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా మణికొండ, నెక్నంపూర్ డివిజన్‌లలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు స్థానిక ఓటర్లకు అవగాహన కల్పిస్తూ సహాయం అందించారు. ఈ సందర్భంగా శివపురి కాలనీ అధ్యక్షుడు మధు, సావిత్రి, హన్మంతు సాగర్, శ్రీనివాస్, తిరుపతి తదితర స్థానికులు బీఆర్ఎస్ నాయకుల కృషిని అభినందించారు. ఇప్పటికే ఓటర్ కార్డు ఉన్నందున కొత్తగా ఫారమ్‌లు నింపాల్సిన అవసరం లేదని భావించిన తమకు, ప్రత్యేక సవరణ ప్రక్రియలో ప్రతి ఓటరు ఎన్యుమరేషన్ ఫారమ్‌ను తప్పనిసరిగా పూరించి, 2002 నాటి తమ ఓటు లేదా కుటుంబ పెద్దల ఓటుతో మ్యాపింగ్ చేయాల్సిన అవసరాన్ని నాయకులు వివరించారని తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు అందె లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ, బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓ) పాత్రతో పాటు ప్రజల భాగస్వామ్యమూ అత్యంత కీలకమని చెప్పారు. ప్రతి ఓటరు నిర్దేశిత ప్రక్రియను పూర్తి చేయకపోతే భవిష్యత్తులో ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉందని సూచించారు. ఫారమ్‌లు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓటర్లకు సంబంధిత పోలింగ్ కేంద్రాల బీఎల్ఓల మొబైల్ నంబర్లు అందజేసి, ఎన్యుమరేషన్ ఫారమ్‌లు పొందడం, ఆధార్ వివరాలు నమోదు చేయడం, 2002 నాటి ఓటరు వివరాలు సేకరించి ఫారమ్‌లు సక్రమంగా పూరించడంలో బీఆర్ఎస్ నాయకులు సహకరించారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, సుమనళిని, దేవిప్రియ, షేక్ ఆరిఫ్, భాను చందర్, శ్రీధర్, బిందు, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలి -- బండి రమేష్

**కూకట్ పల్లి జూలై 23 (వార్త వేదిక సూర్య)**

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని గాయత్రి నగర్, పర్వత్ నగర్ డివిజన్లలో నిర్వహించిన ఎస్ఆర్ఐ (రాజూవఎఖుశ్రీ ×త్వఅంఅజవ =వజఅంఅశీఅ) కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ బండి రమేష్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ గారు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పరిశీలించి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు (దీూాలు), కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా, అలాగే ఎలాంటి పొరపాట్లు లేకుండా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా కృషి చేయాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ప్రతి ఓటరికి ఆ హక్కు వినియోగించే అవకాశం కల్పించాల్సిన బాధ్యత మనందరిదేనని ఆయన పేర్కొన్నారు. కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేర్ల సవరణ, తొలగింపులు వంటి అంశాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటికీ వెళ్లి సహాయం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి నుంచి బలమైన వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రతి అర్హులైన ఓటరికి న్యాయం జరిగేలా కృషి చేస్తుందని బండి రమేష్ గారు స్పష్టం చేశారు.



## బోనాల వేడుకలకు ఘన ఏర్పాట్లు చేయాలి -- అధికారులకు తోకల శ్రీనివాస్ రెడ్డి ఆదేశం

**రాజేంద్రనగర్, జులై 23 ( వార్త వేదిక సూర్య ) :**

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్‌పల్లి డివిజన్ ప్రగతి కాలనీలో నిర్వహించనున్న ప్రతిష్ఠాత్మక బోనాల మహోత్సవాల ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి ఆలయాన్ని సందర్శించిన ఆయన, డివిజన్ పరిధిలోని అన్ని దేవాలయాల్లో బోనాల ఉత్సవాలకు అవసరమైన ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను సూచించారు. పరిశుభ్రత, విద్యుత్ వెలుగులు, తాగునీరు, భద్రత, ఇతర మౌలిక సదుపాయాలను వెంటనే పూర్తి చేసి బోనాల పండుగను విజయ వంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు ఆ. కృష్ణ యాదవ్, రావుల భాస్కర్, ప్రతాప్ రెడ్డి, దాసు, చిన్న అక్కెం జంగయ్య యాదవ్, సురేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఏర్పాట్లపై కమిషనర్‌ను కలిసిన బండ్లగూడ జాగీర్ కాంగ్రెస్ నాయకులు

**రాజేంద్రనగర్, జులై 23 ( వార్త వేదిక సూర్య ) :**



రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బండ్లగూడ జాగీర్ 121, 122, 123 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు ఈరోజు కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఆషాఢ మాస బోనాల పండుగ ఏర్పాట్లపై వినతిపత్రం అందజేశారు. ప్రతి పోచమ్మ తల్లి ఆలయాన్ని సుందరంగా అలంకరించడంతో పాటు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, భద్రత తదితర ఏర్పాట్లు చేపట్టాలని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కమిషనర్ సానుకూలంగా స్పందించి, బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 123 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## హైదర్షాకోట్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు

**రాజేంద్రనగర్, జులై 23 ( వార్త వేదిక సూర్య ) :**



హైదర్షాకోట్ 123వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన పూలపల్లి కృష్ణారెడ్డి తెలంగాణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలపల్లి కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, ఏ-బ్లాక్ అధ్యక్షుడు డబ్బు నవీన్, కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్, అంకం శ్రీనివాస్, లక్ష్మణ్, శ్రీనివాస్ ముదిరాజ్, సుధాకర్, విష్ణు, మాదరవల్లి, వినయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి పోలీస్ స్టేషన్ నూతన సిఐ గారికి రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి సిఐ డి స్వామి గౌడ్ గారిని కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది.

**కూకట్ పల్లి జూలై 23 (వార్త వేదిక సూర్య)**



కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో కొత్తగా బాధ్యతలు తీసుకున్న సీఐ స్వామి గౌడ్ గారిని కలిసి సన్మానం చేసి స్వీట్లు పూల మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. అదేవిధంగా వివేకానంద నగర్ సెక్టార్ ఎస్సై నర్మదా మేడం గారిని చంద్రశేఖర్ ఎస్ఐ గారిని కలిసి శాల తో సన్మానం చేయడం జరిగింది.

ఎఱ డి స్వామి గౌడ్ గారు మాట్లాడుతూ కూకట్పల్లి ప్రాంతంలో బోనాలు వినాయక చవితి ఉత్సవాలు భారీగా జరుగుతాయి కావున ప్రజలకు భక్తులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు సహకరిస్తామని తెలిపారు పురంధర్ రెడ్డి మాట్లాడుతూ కూకట్పల్లి పోలీసు అధికారులు ఎల్లప్పుడూ శాంతియుతంగా పండుగలు జరుపుకోవడానికి ప్రజలకు ఎల్లవేళలు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కారానికి పోలీసు అధికారులు ఎల్లప్పుడు సహకరిస్తారని తెలిపారు.

కూకట్పల్లి నూతన సిఐ గారికి ప్రత్యేక అభినందనలు పురంధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి ప్రసాద్, కెవి రావు , సూర్యనారాయణ నాని , అఖిల్ యశ్వంత్, తదితరులు కలిసి సిఐ గారికి ఎస్సై గారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 65
శుక్రవారం
24, జులై 2026




## ఆగస్టు 3లోపు ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేసుకోండి: నిరుడు శేఖర్ ముదిరాజ్

**రాజేంద్రనగర్, జులై 23 ( వార్త వేదిక సూర్య ) :**

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం గడువు ఆగస్టు 3 వరకు ఉన్న నేపథ్యంలో ప్రతి అర్హత కలిగిన ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడు నిరుడు శేఖర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.ఓటరు జాబితాలో పేరు నమోదు, వివరాల సవరణ, చిరునామా మార్పు వంటి అవసరమైన మార్పులను గడువు ముగిసేలోపు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఒక వ్యక్తికి ఒకే చోట మాత్రమే ఓటు హక్కు ఉండాలని, తాము ఓటు వినియోగిం చాలనుకునే ప్రాంతంలోనే ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలని పేర్కొన్నారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్న ఆయన, చివరి రోజు వరకు వేచి చూడకుండా అవసరమైన పత్రాలను సమర్పించాలని కోరారు. సందేహాలుంటే సంబంధిత బీఎల్ఓలను సంప్రదించి ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రవీంద్రసూరికి సినారె సాహితీ పురస్కారం

**కూకట్ పల్లి జులై 23 (వార్త వేదిక సూర్య)**



సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామానికి చెందిన కవి, సినీ దర్శకుడు నామాల రవీంద్రసూరికి 2026 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక పద్మభూషణ్, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డా. సి. నారాయణరెడ్డి (సినారె) స్మారక సాహితీ పురస్కారం ప్రకటించారు.

మహాకవి సినారె 95వ జయంతిని పురస్కరించుకొని సినారె కళాపీఠం, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో ఆగస్టు 2న హైదరాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం సెమినార్ హాల్‌లో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు సినారె కళాపీఠం అధ్యక్షులు మల్లెకేడి రాములు వెల్లడించారు.

ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి తనను ఎంపిక చేసిన ఎంపిక కమిటీ సభ్యులకు, సినారె కళాపీఠం అధ్యక్షులు మల్లెకేడి రాములు గారికి రవీంద్రసూరి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవాన్ని తన వ్యక్తిగత విజయంగా కాకుండా సాహిత్యానికి లభించిన గుర్తింపుగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## హైదర్‌షాకోట్ పాఠశాలలో ముగిసిన ప్రాథమిక ఉపాధ్యాయుల మూడు రోజుల సమగ్ర శిక్షణ

**రాజేంద్రనగర్, జులై 23 ( వార్త వేదిక సూర్య ) :**

హైదర్‌షాకోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (జెడ్పీహెచ్ఎస్) ప్రాథమిక ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన మూడు రోజుల సమగ్ర శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. శిక్షణ ముగింపు కార్యక్రమానికి స్థానిక గండిపేట మండల విద్యాధికారి (ఎంఈఓ) వెంకటేశం హాజరై, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో అమలు చేసి విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని సూచించారు. ఈ సందర్భంగా కోర్సు డైరెక్టర్ సునీల్ కుమార్, డీఆర్పీలు, వివిధ పాఠశాలలకు చెందిన 50 శాతం ప్రాథమిక ఉపాధ్యాయులు హాజరైయ్యారు . ముగింపు కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశం మాట్లాడుతూ ఉపాధ్యాయులు నూతన బోధనా పద్ధతులను అవలంబించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు.

## ఓటు ఎంతో విలువైంది..ఎస్ఐఆర్ తప్పక చేసుకోండి

### కాంగ్రెస్ నేత మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి పిలుపు

**కూకట్ పల్లి జులై 23 (వార్త వేదిక సూర్య)**

ప్రతీ ఒక్కరి ఓటు ఎంతో విలువైంది, ఏ ఒక్కరి ఓటు ఎస్ఐఆర్ ప్రక్రియ నుండి పక్కకు జరగకూడదని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం బాలానగర్ డివిజన్ లోని శ్రీశ్రీ నగర్ లో ఎస్ఐఆర్ ఓటరు ప్రక్రియ ఏవిధంగా జరుగుతుందో పరిశీలించారు. జరుగుతున్న ఎస్ఐఆర్ ఓటరు ప్రక్రియలో అక్కడకు విచ్చేసిన ఓటర్లతో ఆయన మాట్లాడారు. ఓటర్ల చేతిలో ఉన్న ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాన్ని ఆయన పరిశీలించారు. కొన్ని ఎస్ఐఆర్ ఓటరు దరఖాస్తులో కొన్ని తప్పులు జరుగుతున్నాయని, ఎస్ఐఆర్ ఓటరు దరఖాస్తును నింపడంలో బూత్ లెవెల్ అధికారులు తప్పనిసరిగా కొంత మేరకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ బూత్ నెంబర్ 30 బి.ఎల్.ఎ.బందిగా బాల నరసింహ, పోలింగ్ బూత్ నెంబర్ 31 బి.ఎల్.ఎ.మాదరి శ్రీనివాస్, ముప్పూరి బాలరాజు, ఖాదర్, రుక్మొద్దీన్, అలీం భాయ్, గాలి నరేష్, జమీర్, ఖల్నాయక్, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని బీజేపీ డిమాండ్



**సికింద్రాబాద్, జూలై 23(వార్త వేదిక సూర్య)**

తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో "ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి" పేరుతో రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని ఈరోజు నిజాం కాలేజ్ వద్ద ఘనంగా ప్రారంభించారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుండే గారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యమంలో భాగంగా పోస్టర్ ఆవిష్కరణ, సంతకాల సేకరణ మరియు మిస్డ్ కాల్ ప్రచార కార్యక్రమం నిర్వహించి విద్యార్థులు, యువత నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు, బీజేపీ శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి వారి విద్యకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గన్‌ఫౌండ్రీ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ మోండా డివిజన్ మాజీ కార్పొరేటర్ డివిజన్ కొంతం దీపిక నరేష్, డివిజన్ అధ్యక్షులు జితూగుప్త, ప్రశాంత్ జైన్, బీజేవైఎం అధ్యక్షుడు సాయి నర్సింగ్, రాహుల్ తదితర బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా సాగగా, విద్యార్థుల హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బీజేవైఎం నాయకులు స్పష్టం చేశారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి




### జీవో ఎంఎస్ నెం. 7, 8, 9లను రద్దు చేయాలి

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

**తెలంగాణస్టేట్ బ్యూరో, జులై 23, వార్త వేదిక సూర్య.**

ఏఐఎస్ఎఫ్(ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్-ూ×ూఖీ) తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం నుండి కలెక్టరేట్ వరకు సుమారు 3,000 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించి, విద్యార్థుల సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల సమస్య విద్యారంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందని అన్నారు. గత ప్రభుత్వ కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న సుమారు ?7,000 కోట్ల బకాయిలకు, అనంతర కాలంలో పేరుకుపోయిన ?4,000 కోట్లకు పైగా బకాయిలు కలిపి, ప్రస్తుతం ?11,000 కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద విద్యా శాఖ ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. సమస్యలపై ఎటువంటి సమీక్ష నిర్వహించకుండా లక్షలాది మంది విద్యార్థి జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడు. రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ సమస్యల పరిష్కారాలు గడప కూడా దాటడం లేదని ఎద్దేవా చేసారు. పేద విద్యార్థుల పట్ల ఏ మాత్రం ప్రేమ, చిత్తశుద్ధి ఉన్న తక్షణమే పెండింగ్ స్కాలర్‌షిప్స్ , ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

# లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ను అప్రజాస్వామ్యంగా అరెస్ట్ చేసి తరలించిన తిరుకి నిరసన



### కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించిన చింతపల్లి మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్

**దేవరకొండ జూలై 23 (వార్తా వేదిక సూర్య):-**

టీపీసీసీ పిలుపు మేరకు, కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ గారికి సంఘీభావంగా చింతపల్లి మండలం కేంద్రం లో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో చింతపల్లి మండలం అధ్యక్షులు హరి నాయక్ జిల్లా అధికార ప్రతినిధి ముచర్ల యాదగిరి అంగిరేకుల నాగభూషణం మరియు మండలం నాయకులు పాల్గొన్నారు మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల ఢిల్లీలో జరిగిన నిరసన కార్యక్రమంలో రాహుల్ గాంధీ గారిపై జరిగిన దాడి దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక దురదృష్టకర సంఘటన అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకుడికి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసే హక్కు ఉందని, ఆ హక్కును కాలరాయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు

ప్రజల తరపున ప్రశ్నించే నాయకుడిని భయపెట్టాలని, ఆయన గొంతును అణిచివేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని. రాజకీయ విభేదాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎదుర్కోవాల్సిన ప్రభుత్వం, దాడులు మరియు కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడటం దేశానికి మంచిది కాదన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు






## "నేటి ధృవీకరణ..రేపటి ప్రజాస్వామ్య పరిరక్షణ"

### బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

**సికింద్రాబాద్, జూలై 23(వార్త వేదిక సూర్య)**

"నేటి ధృవీకరణ..రేపటి ప్రజాస్వామ్య పరిరక్షణ" అని బౌద్ధనగర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సికింద్రాబాద్ పద్మశాలి అధ్యక్షులు, సికింద్రాబాద్, ఎస్సి, బిసి, ఎస్టి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ అన్నారు. గురువారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం పై ప్రజలకు ఆహ్వానం కల్పిస్తూ ఎలిమినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మంద జగన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి ఓటరుగా నమోదు కావాలి. ఇప్పటికే ఓటరు జాబితాలో ఉన్న వారు తమ వివరాలను ఒకసారి పరిశీలించి, అవసరమైన మార్పులు ఉంటే వెంటనే నమోదు చేసుకోవాలి. బీఎల్ఓలను సంప్రదించి ఈ సేవలను సులభంగా పొందవచ్చు. బలమైన ప్రజాస్వామ్య నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చింతకింది మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మంతెన అమరేష్, యువ నాయకులు.


**తెలంగాణస్టేట్ బ్యూరో, జులై 23, (వార్త వేదిక సూర్య)**



వరంగల్ జిల్లా పర్యటనకు వచ్చిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను వరంగల్ తూర్పు నియోజకవర్గం 19వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ మంతెన అమరేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ 50వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ యువ నాయకులు నమాని అరవింద్, ఉరాటి జయంత్, నమాని శ్రీనివాస్ తదితరులు పాల్గొని కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొండమల్లేపల్లి పట్టణంలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ఎంపిడివో గారికి వినతిపత్రం అందచేత

**దేవరకొండ జూలై 23 (వార్తలు వేదిక సూర్య):-**



కొండమల్లేపల్లి గ్రామ పంచాయతీలో నూతన పాలకవర్గం ఏర్పడి 7 నెలలు అవుతుంది.కోట్లలో ఆదాయం ఉన్నప్పటికీ పంచాయతీ కార్యదర్శి గారు పట్టించుకోక పోవడం వల్ల గత రెండు నెలల నుండి వీధి లైట్లు వెలగడం లేదు వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని దోమల నివారణకు ఫాగింగ్ మరియు బ్లీచింగ్ చల్లక పోవడం వల్ల దోమల బెడద అధికంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దీంతో డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది అందువల్ల మా పట్టణంలోని అన్ని వీధులు, మురుగు కాలువలు మరియు నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో వెంటనే ఫాగింగ్ చేయించి,బ్లీచింగ్ పౌడర్ చల్లించి అవసరమైన పారిశుద్ధ్య చర్యలు చేపట్టేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయవలసిందిగా మనవి.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణ చర్యలు తీసుకోవాలని వినయపూర్వకంగా కోరుతున్నామని ఎంపిడివో గారికి వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎలిమినేటీ సాయి, బొడిగే శంకర్ గౌడ్, బూడిద మంజుల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## దొండేటి సుగుణమ్మ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ జూలై 23 ( వార్త వేదిక సూర్య):-**

పీఏ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేర్మటి సతీష్ రెడ్డి అమ్మమ్మ శ్రీమతి దొండేటి సుగుణమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అంగడిపేట గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి దొండేటి సుగుణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు



ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ దివంగత సుగుణమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారుదొండేటి సుగుణమ్మ గారి మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్న ఎమ్మెల్యే, ఆ బాధను భరించే మనోధైర్యాన్ని ఆ కుటుంబ సభ్యులకు భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఆమె ఆత్మకు శాశ్వత శాంతి చేకూరాలని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు




# రాహుల్ గాంధీకి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నిరసన



## కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ జూలై 23 (వార్త వేదిక సూర్య):-**

టీపీసీసీ పిలుపు మేరకు, కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ గారికి సంఘీభావంగా దేవరకొండ బస్టాండ్ ఎదురుగా నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత కూడా పాల్గొనిన సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ గారు మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల ఢిల్లీలో జరిగిన నిరసన కార్యక్రమంలో రాహుల్ గాంధీ గారిపై జరిగిన దాడి దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక దురదృష్టకర సంఘటన అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకుడికి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసే హక్కు ఉందని, ఆ హక్కును కాలరాయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.

రాహుల్ గాంధీ గారిపై జరిగిన దాడి ఒక్క వ్యక్తిపై జరిగిన దాడి కాదు... రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి" అని ఎమ్మెల్యే బాలు నాయక్ గారు అన్నారు

నెహ్రూ--గాంధీ కుటుంబం దేశ స్వాతంత్ర్యం నుంచి భారతదేశ అభివృద్ధి వరకు ఎన్నో త్యాగాలు చేసిందని ఆయన పేర్కొన్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేశారని, శ్రీమతి ఇందిరా గాంధీ

దేశ సమగ్రత కోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని, రాజీవ్ గాంధీ సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టారని, శ్రీమతి సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీని క్లిష్ట పరిస్థితుల్లో బలోపేతం చేశారని అన్నారు. అదే వారసత్వాన్ని కొనసాగిస్తూ రాహుల్ గాంధీ రైతులు, యువత, మహిళలు, నిరుద్యోగులు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడని కొనియాడారు

ప్రజల తరఫున ప్రశ్నించే నాయకుడిని భయపెట్టాలని, ఆయన గొంతును అణిచివేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఎమ్మెల్యే ఆరోపించారు. రాజకీయ విభేదాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎదుర్కోవాల్సిన ప్రభుత్వం, దాడులు మరియు కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడటం దేశానికి మంచిది కాదన్నారు.

"దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ గారికి పెరుగుతున్న ప్రజాదరణ, కాంగ్రెస్ పార్టీకి వస్తున్న అపారమైన ఆదరణను చూసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భయపడుతోంది. అందుకే ప్రతిపక్ష స్వరాన్ని అణచివేయాలని ప్రయత్నిస్తోంది. కానీ ప్రజాస్వామ్యాన్ని ఎవరూ అణచలేరు, సత్యాన్ని ఎవరూ దాచలేరు" అని ఎమ్మెల్యే బాలు నాయక్ గారు అన్నారు

రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీ గారిని మరియు రేవంత్ గారిని అధికారంలోకి తీసుకురావడమే మా లక్ష్యం అని అన్నారు

ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకిక విలువలను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ గారు చేస్తున్న పోరాటానికి దేవరకొండ ప్రజల తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు అనంతరం నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు

ఈ నిరసన కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు



## రమావత్ పంతు నాయక్ మృతి బాధాకరం

### -- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ జూలై 23 (వార్తా వేదిక సూర్య):-**

దేవరకొండ మండలం పెద్దతండ గ్రామపంచాయతీ పరిధిలోని గడ్డమీద తండాకు చెందిన రమావత్ పంతు నాయక్ మృతి అత్యంత బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం గడ్డమీద తండాలో రమావత్ పంతు నాయక్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ, రమావత్ పంతు నాయక్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రమావత్ తులసీరామ్, వడత్య బాలు, సర్పంచ్ బావుసింగ్, తుల్ప్య నాయక్, విక్కి రాథోడ్, హరిలాల్, భీమ నాయక్, సూర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

### ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ డిమాండ్

**దేవరకొండ జూలై 23 (వార్తలు వేదిక సూర్య ):-**




ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని,ఢిల్లీలో నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న వారికి మద్దతుగా- ఎన్ టి ఏ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అనంతరం రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంబేద్కర్ చౌరస్తాలో సమీపంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా కోట్లాది కుటుంబాల ఆశలను మోస్తున్న నీట్-2026 పరీక్ష మరోసారి అవినీతి, నిర్లక్ష్యం, కోచింగ్ మాఫియా -- అధికార యంత్రాంగం కుమ్మక్కు కారణంగా విద్యార్థుల శాపంగా మారిందని అన్నారు.నీట్ పరీక్షను పారదర్శకంగా నిర్వహించడంలో పూర్తిగా విఫలమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని నీట్-2026 పరీక్షలో పేపర్ లీకేజీ, భారీ అక్రమాలు వెలుగులోకి రావడం మోడీ ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.సుమారు 22.79 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నేడు అంధకారంలో పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.2024లో జరిగిన పేపర్ లీక్ ఘటనపై అప్పట్లోనే కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే నేడు ఇంత పెద్ద స్కాండల్ పునరావృతమైందని,పరీక్షా వ్యవస్థను కేంద్రం కోచింగ్ మాఫియాకు,కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టిందని ఆరోపించారు.ఈ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని,విఫలమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ( ఎంటిఏ )ను రద్దు చేయాలని లేదా పూర్తిగా ప్రక్షాళన చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. నీట్-2026 పరీక్షను వెంటనే రద్దు చేసి, ఎటువంటి అదనపు ఫీజులు లేకుండా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో న్యాయ విచారణ జరిపి పారదర్శకంగా మళ్లీ నిర్వహించాలని కోరారు. లీకేజీకి కారణమైన అధికారులు, మధ్యవర్తులు, కోచింగ్ మాఫియాను వెంటనే అరెస్ట్ చేయాలని, నష్టపోయిన విద్యార్థులకు మానసిక, ఆర్థిక పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా, రాష్ట్రాలకు తమ స్వంత ప్రవేశ పరీక్షలు నిర్వహించుకునే హక్కును కల్పించాలని, విద్యను కార్పొరేట్ వ్యాపారంగా మార్చే విధానాలను ఉపసంహరించుకోవాలని స్పష్టం చేశారు.

కాక్రోక్ జనతా పార్టీ గత కొన్ని రోజులుగా జంతర్ మంతర్ వద్ద నిరవధిక దీక్ష చేపట్టిన కేంద్ర ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వం శానిటేషన్ పనులను నిలిపివేసి, వాటరు, కరెంటు సౌకర్యాలు లేకుండా, కనీసం నిరసన కోసం వేసుకున్న టెంట్లను ప్రయోగిస్తూ నిరాహార దీక్ష చేస్తున్న నాయకుల పాడవుతున్న కనీసం కేంద్ర ప్రభుత్వం స్పందించట్లేదని, వెంటనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు.పరీక్షల రద్దుతో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని, విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశ యువత భవిష్యత్తుతో ఆడుకుంటున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పోరాటాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ,సభవత్ వినోద్,రామావత్ రాజేష్, నేతల్లా జయరాం,కుంటి గొర్ల మహేష్, సుధాకర్,పరమేష్,మనోహర్,యశ్వంత్,అంజలి, శృతి,అనిత,శ్వేతా, అశ్విత,శిరీష, అనురాధ, అంకిత, ఆంజనేయులు, మహేందర్, సుందర్ తదితరులు పాల్గొన్నారు


## తిప్పర్తి మండలంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ ఘన సన్మానం

**నల్గొండ టౌన్ జులై 23 వార్త వేదిక సూర్య**

తిప్పర్తి పోలీస్ స్టేషన్కు నూతనంగా విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన ఇరుగు రవి కుమార్ ఎస్ఐ వీ౩ాూతిప్పర్తి మండల అధ్యక్షులు వూదరి నవీన్ మాదిగ మండల ఉపాధ్యక్షులు దారమల్ల సాయి కుమార్ మాదిగ ప్రధాన కార్యదర్శి శ్రవణ్ మాదిగ మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

ఈ సందర్భంగా ఎస్ఐ ప్రజలకు న్యాయబద్ధమైన, పారదర్శకమైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ, తిప్పర్తి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు వీ౩ాూ తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.

# ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన శక్తి



## సార్ ప్రక్రియపై పీఏ పల్లి, గుడిపల్లి మండలాల్లో విస్తృత పర్యటన నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మరియు జిల్లా అధ్యక్షుడు పున్న కైలాష్ నేత గార్లు

**దేవరకొండ జూలై 23 (వార్తలు వేదిక సూర్య):-**

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సార్ ) ప్రక్రియను విజయవంతం చేయాలనే లక్ష్యంతో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పీఏ పల్లి మరియు గుడిపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎర్రగుంట తండా, మూనావత్ తండా, అంగడిపేట, గుడిపల్లి గ్రామాల్లో బీఎల్ఏలు ( బిఎల్ఏ లు), బీఎల్ఓలు ( బి ఎల్ ఓ లు), కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి సార్ విధానంపై సమగ్ర అవగాహన కల్పించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ఉన్న అత్యంత విలువైన రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా బీఎల్ఓలు, బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు

సార్ ప్రక్రియలో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి, అవసరమైన పత్రాలను సకాలంలో సమర్పించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి బూత్‌లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు

ప్రజలకు ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ, ఓటరు జాబితాలో పేరు ఉండటం అత్యంత అవసరమని ప్రతి అర్హత కలిగిన వ్యక్తి తన ఓటు హక్కును కాపాడుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా ప్రజలు స్వయంగా ముందుకు వచ్చి తమ వివరాలను సరిచూసుకోవాలని కోరారు

అదేవిధంగా ప్రతి బూత్‌లో 100 శాతం సార్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని బీఎల్ఏలు, బీఎల్ఓలు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎమ్మెల్యే బాలు నాయక్ సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించి అర్హులైన ప్రతి ఓటరి హక్కును కాపాడాలని పిలుపునిచ్చారు

ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్ఏలు, బీఎల్ఓలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ కాంగ్రెస్ నిరసన

**గట్టుప్పల.జులై 23.వార్త వేదిక సూర్య:**

లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టు, ఖండిస్తూ టీపీసీసీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మండల అధ్యక్షుడు విరమల్ల శ్రీశేలం పిలుపుతో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో గురువారం నల్ల రిబన్లు ధరించి రాస్తారోకో నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సింగిల్ విండో చెర్మెన్ చేరుపల్లి ఆంజనేయులు సర్పంచ్ నామని జగన్నాథం పాల్గొని వారు మాట్లాడుతూ,ప్రజాస్వామ్య హక్కులను అణిచివేయడం సరికాదని విమర్శించారు.నీట్ పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని,కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా జరిగిన పరీక్షల లీకేజీలపై పార్లమెంట్‌లో చర్చ



నిర్వహించాలని కోరారు.బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలు,యువత, రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు రావుల రమేష్, సర్పంచ్ లు సింగం వెంకటేశం,మెరుగు శ్రీను చందా వెంకటేశం,కమ్మం లక్ష్మయ్య,బీమగాని మల్లేశం,గిరి శంకర్,నామని వెంకటేశం, బాల్రెడ్డి,ఖమ్మం లక్ష్మయ్య, పగిల్లా శంకర్,పెదగని నరేందర్,మొద్దు గణేష్,టి.శంకరప్ప,విరమల్ల మల్లేశం,కర్నాటి గణేష్,నామని బుచ్చయ్య,నాగిరెడ్డి,బండరూ ఆంజయ్య,పగిల్ల మాధగని సత్తయ్య, పగిల్లా శివ,చేరుపల్లి కృష్ణయ్య,మొద్దు నవీన్,దుబ్బక సుధాకర్,గంజి పెద్దులు జ్తదితరులు పాల్గొన్నారు



## త్వరలో ముగియనున్న SIR ప్రక్రియ

**నల్గొండ టౌన్ జులై 23 వార్తా వేదిక సూర్య**

గురువారం నాడు వీటి కాలనీ కాకతీయ డిగ్రీ కాలేజ్ నందు ా×= ఫామ్స్ ని నింపి బి ఎల్ వో కవిత, లావణ్య, నరసింహ,ల కు అందజేయడం జరిగిందిఈ సందర్భంగ మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2002 తర్వాత ఇపుడు 2026 లో మళ్ళీ మొదలైన ా×= నమోదు ప్రక్రియ దేశవ్యాప్తంగా ఒక శుభ పరిణామం అని చెప్పారులి , కావున ప్రజలందరూ ఇందులో భాగస్వాములు అవుతూ ప్రతి ఒక్కరూ స్థానిక దీూా లకు సహకరిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు , 34వ డివిజన్ 33 వ డివిజన్ మరియు 13 డివిజన్ సంబంధించిన ప్రజలందరూ కూడా ఇంకా ఎవరైనా ా×= ఫామ్స్ తీసుకొని ఇవ్వనటువంటి వాళ్ళు ఉంటే వెంటనేదీూా కు తిరిగి ఇవ్వాలని లేకుంటే ఓటు నమోదు కాదని అన్నారు ఆగస్టు 3 వరకే అవకాశం ఉంది కాబట్టి మనమందరం సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ా×= ఫామ్ తీసుకొని నింపి ఇద్దాం అలాగే తమ తమ ఓటు హక్కును కాపాడుకోగలరని మరియు చెల్లని ఓట్లు , నకిలీ ఓట్లు , అలాగే విభిన్న ప్రాంతాలలో ఉన్నటువంటి రెండు మూడు ఓట్లు ఏమైనా అనుకోకుండా వచ్చి ఉంటే వాటిని తొలగించుటలో స్థానిక దీూా లకు తెలియజేసి నిష్పక్షపాతంగా , లిపారదర్శకంగా వ్యవహరించాలని కోరారు

ఏ చిన్న సమస్యలు ఉన్న , సందేహాలు ఉన్న అందరూ తక్షణమే అడిగి తెలుసుకుని సంబంధిత డాక్యుమెంట్లు లిఫోటోగ్రాఫ్లు జతపరిచి దీూా కి ఇవ్వాలని కోరారు

అలాగే ఈ ప్రక్రియలో పాల్గొనే ప్రతి ఒక్క దీూా లు అందరూ కూడా నూతన ఉత్సాహంతో పనిచేస్తూ ఆహ్లాద భరితమైన వాతావరణంలో ఈ ప్రక్రియను జాగ్రత్తగా పూర్తి చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు ఎటువంటి తేడాలు లేకుండా నమోదుకు ఒకరికి ఒకరు సహకరించుకొవాలని రావుల శ్రీనివాస్ రెడ్డి కోరారుఈ కార్యక్రమంలో వాడపల్లి చంద్రశేఖర్ కుంభం జ్యోతి ,వెంకటరెడ్డి నరసింహ రాపోలు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ అక్రమంగా అరెస్టు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసన

**నల్గొండ టౌన్ జులై 23 వార్త వేదిక సూర్య**



ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, దేశంలో విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా, ఏఐసీసీ నాయకత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు

నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత ఆందోళనలు చేస్తుంటే వారిపై లాఠీచార్జ్ చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. విద్యార్థులకు మద్దతుగా ధర్నా చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారిని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండిపడ్డారు

నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు

బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తూ ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్య అని అన్నార

విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని, ప్రశ్నాపత్రాల లీకేజీలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రతిపక్షాలపై కక్షపూరిత చర్యలు మానుకుని ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు

ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల--మాధవ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాదగోని కొండయ్య టౌన్ అధ్యక్షులు లింగాల వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాటల సందడిలో ఘనంగా గోరింటాకు పండుగ

**నల్లగొండ బ్యూరో, జులై 23 (వార్తా వేదిక సూర్య )**



పట్టణంలోని 34 వ వార్డు బండారు గార్డెన్స్ వద్ద మహిళలు ఆషాఢ మాస గోరింటాకు పండుగను సంప్రదాయబద్ధంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు గోరింటాకు ఆకులను సేకరించి దంచి చేతులకు అలంకరించుకున్నారు. "రెంటాకు పూసింది కొమ్మా లేకుండా..." అంటూ సంప్రదాయ జానపద గీతాలు ఆలపిస్తూ ఉత్సాహంగా నృత్యాలు చేసి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. మహిళలు ఒకరికొకరు గోరింటాకు పెట్టుకుంటూ ఆషాఢ మాస విశిష్టతను చాటారు. ఇలాంటి సంప్రదాయ వేడుకలు భారతీయ సంస్కృతి, కుటుంబ విలువలను పరిరక్షించడంతో పాటు మహిళల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండారు కళారాణి, బండారు రమణి, కుంభం జ్యోతి, కర్నాటి శ్రీలత, గండూరి ఉమా, కవిత, శ్రావణి, రెగట్టే పద్మ, విజయ, రాణి, దేవకి తదితర మహిళలు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 65
శుక్రవారం
24, జులై 2026

# ఉచిత ఆరోగ్య శిబిరాలు న్యాయవాదులకు ఉపయోగకరం

### ఉచిత మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటేల్

నల్లగొండ బ్యూరో, జులై 23 (వార్తా వేదిక సూర్య )

ఉచిత ఆరోగ్య శిబిరాలను అందుబాటులోకి తీసుకురావడం అనేది న్యాయవాదులకు న్యాయవాద సిబ్బందికి ప్రతి ఒక్కరికి ఉపయోగకరమైన కార్యక్రమం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటేల్ అన్నారు.గురువారం నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఆర్.ఎల్. హాస్పిటల్ వారి సహకారంతో నల్లగొండ కోర్టులో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంపును జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటేల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటేల్ మాట్లాడుతూ, నేటి సమాజంలో రోజురోజుకు పర్యావరణ కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో అనేక కొత్త వ్యాధులు విజృంభిస్తున్నాయని అన్నారు. మారుతున్న జీవనశైలి,ఆహారపు అలవాట్లు,మానసిక ఒత్తిడి,కాలుష్య ప్రభావం కారణంగా ప్రజలు అనారోగ్య సమస్యలను అధికంగా ఎదురుకొంటున్నారన్నారు.

ఈ ఆధునిక కాలంలో ప్రతి వ్యక్తి తన జీవితకాలంలో సంపాదించే ఆదాయంలో దాదాపు 25 శాతం వరకు వైద్య చికిత్సలకే ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, రానున్న రోజుల్లో ఈ భారం మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.వ్యాధి



వచ్చిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే,వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని సూచించారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం,చెట్లను పెంచడం,స్వచ్ఛమైన నీరు,గాలి,పోషకాహారం, క్రమబద్ధమైన వ్యాయామం,ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.న్యాయవాదులు, న్యాయవాద సిబ్బంది నిరంతరం మానసిక ఒత్తిడి, ఎక్కువసేపు కూర్చొని పనిచేయడం, కోర్టు కార్యకలాపాల్లో తీరికలేని జీవనం గడపడం వల్ల రక్తపోటు,మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు,కంటి సమస్యలు, వెన్నునొప్పి,అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అందువల్ల ఇటువంటి ఉచిత ఆరోగ్య శిబిరాలు న్యాయవాదులు,వారి సిబ్బందికి ఎంతో ఉపయోగకరమన్నారు.ఇలాంటి ఉచిత హెల్త్ శిబిరాల ద్వారా ప్రారంభ దశలోనే వ్యాధులను గుర్తించి సకాలంలో చికిత్స పొందే అవకాశం లభిస్తుందని,ఆరోగ్యంపై అవగాహన పెరుగుతుందని,అవసరమైన వైద్య సలహాలు, పరీక్షలు ఒకే వేదికపై అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

ఆరోగ్యవంతమైన న్యాయవాది సమాజానికి మరింత సమర్థవంతమైన న్యాయసేవలను అందించగలడని, న్యాయవాదుల ఆరోగ్య పరిరక్షణ కూడా న్యాయవ్యవస్థ బలోపేతానికి దోహదపడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు.న్యాయవాదుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఇటువంటి ఉచిత మెగా హెల్త్ క్యాంపును నిర్వహించిన నల్లగొండ బార్ అసోసియేషన్ మరియు ఆర్.ఎల్. హాస్పిటల్ యాజమాన్యాన్ని వారు అభినందించారు.భవిష్యత్తులో కూడా ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలను తరచూ నిర్వహించి ప్రతి న్యాయవాది, న్యాయసిబ్బంది ఆరోగ్య పరీక్షలు చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి కవిత, సీనియర్ సివిల్ జడ్జి పురుషోత్తమరావు, మున్సిఫ్ జడ్జీలు హిమబిందు, సాయి సేరణ్ తేజ, మేఘన బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఆకవరపు సతీష్ కుమార్,బచ్చనబోయిన అశోక్ కుమార్, ఉపాధ్యక్షురాలు నూకల సంధ్యారాణి, బార్ అసోసియేషన్ సభ్యులు జనిగల రాములు, పులిజాల కార్తీక్,పందుల సైదులు, మల్లేపల్లి ఆది రెడ్డి,వి.సురేందర్ రెడ్డి, నాంపల్లి నరసింహ,చక్రవర్తి, కే. యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# రేపు జరిగే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ కు సహకరించండి,విజయవంతం చేయండి...

### బొల్లూగ్గరి కిరణ్ కుమార్, పి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు

నల్లగొండ బ్యూరో, జులై 23 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ లో పి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బొల్లూగ్గరి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ..దేశ రాజధాని ఢిల్లీ లోని జంతర్ మంతర్ వేదికగా నీట్ లీకేజ్ 2026 ను నిరసిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో పర్యావరణ శాస్త్ర వేత్త"సోనమ్ వాంగ్ చుక్ " చేపట్టిన "ఆమరణ నిరాహార దీక్ష", చలో పార్లమెంట్ లో విద్యార్థులు విద్యార్థినిలపై కేంద్ర పోలీసు బలగాలు, నకిలీ పోలీసులు, గుండాలు చేసినటువంటి లాఠీచార్జ్, భాష్ప వాయు ప్రయోగం, విచక్షణారహిత దాడి, నిర్బంధాన్ని నిరసిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఎన్.టి.ఏ ను రద్దు చేయాలని, వి . బి.ఎస్.ఎ బిల్లును రద్దు చేయాలని, దేశంలో విద్య కేంద్రీకరణ విధానాలను రద్దు చేయాలనీ, ఢిల్లీలో విద్యార్థి, యువత పై జరిగిన దాడులపై పారదర్శకంగా విచారణ జరిపించి దోషులను శిక్షించాలనే ప్రధాన డిమాండ్లతో తెలంగాణలోని ఐక్య విద్యార్థి సంఘాలు రేపు 24 న ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ తదితర విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఈ బందుకు మా విద్యార్థి సంఘం పి . డి.ఎస్. ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ కూడా మద్దతు తెలుపుతూ బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. కావున విద్యాసంస్థల యజమాన్యాలు అందరూ సహకరించి స్వచ్ఛందంగా బందు నిర్వహించాలని, మాకు, ఈ బందుకు సహకరించాలని, విద్యార్థి లోకమంతా మద్దతు తెలిపి ఈ బందులో పాల్గొనాలని బందును విజయవంతం చేయాలని కోరారు.

# విద్యార్థులపై లాఠీ చార్జి కీ నిరసనగా రేపు విద్యా సంస్థల బంద్ విజయవంతం చేయండి

### దేశ విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్

### ఎస్.ఎఫ్.ఐ, పి. డి.ఎస్యు.ఎన్.ఎస్.యు.ఐ, ఏ. ఐ. ఎస్. ఎఫ్

నల్లగొండ బ్యూరో, జులై 23 (వార్తా వేదిక సూర్య )

నల్గొండ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ భవనంలో నిర్వహించిన విద్యార్థి సంఘాల సమావేశంలో ఎస్ఎఫ్ఐ, పిడిఎస్ యు, ఎన్ ఎస్ యు జిల్లా కార్యదర్శులు ఖమ్మం పాటి శంకర్, ఇందూరి సాగర్,అంజన్ కుమార్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో నీటి పరీక్ష వల్ల 22 లక్షల మంది విద్యార్థులు నష్టపోయారని 22 మంది విద్యార్థులు ప్రాణాలను కోల్పోయారు అని చెప్పేసి బాధ్యత వహిస్తూ దేశ విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యాసంఘనాయకులపై విజయవంతలపై మేధావులపై బీజేపీ తనను చూపిస్తూ విద్యార్థులను మేధావులను సామాజికవేత్తలను విచక్షణ రహితంగా కుట్టి పైశాచిక ఆనందాన్ని పొందుతుందని అన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ పై పార్లమెంటు లో చర్చించాలని డిమాండ్ చేస్తే దేశ ప్రధాని ఏమాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ఆదుకొని ఒక్కొక్క విద్యార్థికి కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలన విద్యార్థులపై లాఠీచార్జికి దేశ ప్రధాని పార్లమెంట్ సాక్షిగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ రేపు జరగబోయే విద్యాసంస్థల బంద్ కు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు యజమాన్యాలు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని పిలుపునివ్వడం జరిగింది. దేశ ప్రధాని విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వ పునాదులు కదులుతాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో ? పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి పవన్, ఎస్ఎఫ్ఐ నాయకులు మరుపాక కిరణ్, నవదీప్, అడిల్ యశ్వంత్, ఎన్ . ఎస్.యు.ఐ నాయకులు హర్షవర్ధన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా: ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 23(వార్త వేదిక సూర్య ):

పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి చెందిన 75 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య సహాయాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి పేదలకు మెరుగైన వైద్య భరోసా కల్పించిందన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేసి, సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ జీవిత బీమా వర్తింపజేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా



ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ నవాబుపేటలో కాంగ్రెస్ భారీ ధర్నా..

మహబూబ్ నగర్ బ్యూరో, జులై 23(వార్త వేదిక సూర్య ):

కేంద్ర ప్రభుత్వం విద్యార్థులు, యువతపై లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఆ ఘటనను నిరసించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ గురువారం నవాబుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తానం సూరి ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం డౌన్ డౌన్", "ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి", "రాహుల్ గాంధీని వెంటనే విడుదల చేయాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడుతున్న ప్రతిపక్ష నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పోలీసు సిబ్బందికి సాంకేతిక శిక్షణ ప్రారంభం...

మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 23(వార్త వేదిక సూర్య ):

మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బందికి సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రారంభించారు. జిల్లా ఎస్పీ డి. జానకి, శిక్షణను ప్రారంభించి మాట్లాడారు.ఆధునిక పోలీసింగ్‌లో టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోందని, ప్రతి పోలీసు అధికారి డిజిటల్ సేవలు, సాఫ్ట్‌వేర్‌లు, ఆన్‌లైన్ వ్యవస్థలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం ద్వారా ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించవచ్చని తెలిపారు. ఈ శిక్షణలో పోలీస్ స్టేషన్లలో వినియోగించే డిజిటల్ వ్యవస్థలు,



సాంకేతిక పరిజ్ఞానంపై ఐటీ సెల్ అధికారులు శిక్షణ అందించనున్నారు. జిల్లా వ్యాప్తంగా దశలవారీగా అన్ని పోలీసు అధికారులు, సిబ్బందికి ఈ శిక్షణలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ రమణారెడ్డి, ఐటీ సెల్ ఇన్‌చార్జ్ ఎస్ఐలు రాఘవేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మల్లెపోగు శ్రీనివాస్‌పై దాడిని ఖండించిన ఎస్సీ, ఎస్టీ, ప్రజా సంఘాలు

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 23 (వార్త వేదిక సూర్య ):

ఎంఆర్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెపోగు శ్రీనివాస్‌పై జరిగిన హత్యాయత్నాన్ని ఎస్సీ, ఎస్టీ, బహుజన, ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకుల కథనం ప్రకారం, జూలై 22 రాత్రి మహబూబ్‌నగర్ బైపాస్ రోడ్డులో కారులో ప్రయాణిస్తున్న మల్లెపోగు శ్రీనివాస్‌పై ఏనుగొండ గ్రామానికి చెందిన ఇమ్మడి పురుషోత్తం, ఆయన అనుచరులు కక్షతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఏనుగొండ గ్రామంలోని "మాల బావి" ఎస్సీల భూమి ఆక్రమణ అంశంలో బాధితులకు మద్దతుగా మల్లెపోగు శ్రీనివాస్ పోరాటం చేస్తున్న నేపథ్యంలోనే ఈ దాడి జరిగినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ ఘటనను నిరసిస్తూ గురువారం మహబూబ్‌నగర్ అంబేద్కర్ కళాభవన్‌లో వివిధ ఎస్సీ, ఎస్టీ, బహుజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను కోరారు. ఈ సమావేశంలో సిరిసనోళ్ల బాలరాజు మాదిగ, యాంకి రమేష్, పోరాటాల రామన్న, జుట్ల రవి కుమార్, కోడుపర్తి రాములు మాదిగ, కే. చందర్ నాయక్, కేతవత్ యాదగిరి నాయక్, కే. రమేష్ నాయక్, ఎం. దేవేందర్ నాయక్, మాచారం మాసన్న మాదిగ, తుంగ శ్యామ్ మాదిగ, ఎల్. రాజు, ఎండి. నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 23 (వార్త వేదిక సూర్య ):

జిల్లాలో నేరాల నియంత్రణలో పోలీసులు అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం మూసాపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఆమె, స్టేషన్ నిర్వహణ, రికార్డులు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు.


ఈ సందర్భంగా నమోదైన కేసులు, పెండింగ్ దర్యాప్తులు, రౌడీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు, బైండోవర్ కేసుల పురోగతిని సమీక్షించి, నేరప్రవృత్తి కలిగిన వ్యక్తులపై నిరంతర నిఘా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, పరిశుభ్రత, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. అనంతరం సిబ్బందితో సమావేశమై వారి సమస్యలను తెలుసుకుని, విధుల నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

మూసాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి ఎన్ హెచ్ -44తో పాటు వేముల ఎక్స్ రోడ్, జానంపేట సమీపంలో




ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ఈ తనిఖీలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ రామకృష్ణ, ఎస్ఐ వేణు, ఎస్ఐ మురళి, ఎస్ఐ నాగన్నతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్




# ఆగస్టు 7న బెంగళూరులో జరగనున్న జాతీయ ఓబీసీ మహాసభలు విజయవంతం చేయాలి

### సాగర్ల కరుణాకర్ యాదవ్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ అధ్యక్షులు

నల్లగొండ బ్యూరో, జులై 23 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ జిల్లా బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నల్గొండ నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆగస్టు 7న బెంగళూరులో నిర్వహించనున్న జాతీయ ఓబీసీ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం నాయకులు నల్ల మధు యాదవ్ బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఓబీసీల సామాజిక, విద్యా, రాజకీయ హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా నిర్వహించే జనగణనలో ఓబీసీ కుల గణనను తప్పనిసరిగా చేపట్టాలి. మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు ప్రత్యేక సబ్ కోటా కల్పించాలి.

జనాభా నిష్పత్తి ప్రకారం ఓబీసీలకు రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలి. పార్లమెంట్, అసెంబ్లీలు మరియు ఇతర చట్టసభల్లో ఓబీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే విధంగా రాజకీయ రిజర్వేషన్లను అమలు చేయాలి.ఓబీసీ హక్కుల సాధన, సామాజిక న్యాయం మరియు రాజ్యాంగబద్ధమైన అవకాశాల కోసం జరుగుతున్న ఈ జాతీయ మహాసభలకు నల్లగొండ జిల్లాలోని విద్యార్థి నాయకులు, యువజన నాయకులు, మహిళా సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు మరియు బీసీ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి సంఘం నాయకులు అనుముల మనోజ్ నల్లబోతు మధు పాలకూరి నవీన్ సాయి యాదవ్ జాల పవన్ యాదవ్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి : సిపిఐ ఎం

నల్లగొండ బ్యూరో, జులై 23 (వార్తా వేదిక సూర్య )

నీట్ పేపర్ లీకేజీ పై ఆందోళన చేసిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం ఖండిస్తున్నామని దీనికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. నల్లగొండ పట్టణంలోని సుభాష్ విగ్రహం వద్ద సిపిఐ ఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ ఎం రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరై మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ విషయంలో చలో పార్లమెంటు సందర్భంగా విద్యార్థులపై పోలీసుల చర్యను ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 152 పేపర్లు లీకైతే ఇందులో ఒక్కరికి కూడా శిక్ష వేయలేదని విమర్శించారు.ప్రపంచంలోనే మేటిగా ఉన్న విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీ విషయంపై నిష్పక్షికంగా ఈ లీకేజీకి కారణమైన వారిని గుర్తించాలని,దీనికి బాధ్యుడైన విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ విద్యా వ్యవస్థలో సంస్కరణలు తేవాలని డిమాండ్తో దేశ నడిబొడ్డున విద్యార్థులు ఆందోళన నిర్వహించగా పోలీసులు విద్యార్థులపై టీఆర్ గ్యాస్ లు ప్రయోగించి, కర్రలతో విపరీతంగా ఆడపిల్లలని చూడకుండా, తలలు పగల గొట్టి రక్తాన్ని కళ్ళ చూస్తారా ఈ దేశం లో ప్రజాస్వామ్యం కొనసాగుతున్నదా, రాచరికపు పాలన నడుస్తున్నదా అని అన్నారు. మోడీ చిన్న ట్రంప్ అయినట్లు కనపడతు ఉన్నది, ట్రంప్ ప్రపంచంలోని దేశాలన్ని నా ఆధీనంలోనే ఉండాలని ఏదైతే ప్రయత్నం చేస్తున్నాడో మోడీ కూడా మనుషుల మధ్య మతాల చిచ్చు పెట్టి బాలరాముడిని వాడుకుని భారతదేశాన్ని పదికాలాలపాటు నేనే ఏలాలని కలలుగంటుండని కానీ విద్యార్థులు మేధావులు ఉద్యోగులు పేదలు రైతులు కార్మికులు మహిళలు ప్రతి ఒక్కరూ మోడీ తీసుకొస్తున్న ప్రభుత్వ వ్యతిరేక విధానాల వలన విసుకు చెంది మోడీకి గోరి కట్టే కాలం త్వరలోనే వస్తుందని తెలిపారు.

సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ దేశ రాజధాని అయిన ఢిల్లీలో జరిగిన విద్యార్థులపై లాటిఛార్జి ని తీవ్రంగా ఖండిస్తున్నామని విద్యార్థుల జోలికొచ్చిన ఏ ప్రభుత్వము మరల రాలేదని విద్యార్థుల జోలికొస్తే ఖబర్దార్ అన్నారు. విద్యార్థులకు మద్దతుగా పాశ్చాత్య దేశాలలో సైతం ఆందోళనలు చేపడుతున్నారని దీనిని మోడీ గుర్తించాలని వెంటనే నీట్ పేపర్ లీకేజ్ కి కారణమైన మరియు విద్యార్థుల చావుకు కారణమైన, విద్యార్థుల రక్తాన్ని కళ్ళజూసేందుకు కారణమైన విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను మంత్రివర్గం నుండి మోడీ తొలగించాలని డిమాండ్ చేశారు.తొలగించని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి నారి ఐలయ్య డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం కందాల ప్రమీల పాలడుగు నాగార్జున పాలడుగు ప్రభావతి చిన్నపాక లక్ష్మీనారాయణ వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు మహ్మద్ సలీం దండంపల్లి సత్తయ్య కంబాలపల్లి ఆనంద్ బొజ్జ వచ్చిన వెంకులు నాయకులు నలపరాజు సైదులు లింగస్వామి సరోజా దొంగరి వెంకన్న బొల్లు రవీందర్ సత్యనారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ రోడ్ల పై పశువుల స్పీడ్ బ్రేకర్లు.

కొల్లాపూర్ జులై 23 ( వార్తా వేదిక సూర్య ) :

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని ప్రధాన రహదారుల పై ముఖ్యం గా ఎన్టీఆర్ చౌరస్తా లో రహదారి పై పశువులు విచ్చల విడి గా తిరగడం, రోడ్ల పై రోడ్డు కు అడ్డం గా పరుడం చేస్తుండటం తో వాహన చోదకులు అనేక ఇబ్బందులు ఇక్కట్లు పడుతున్నారు. కొల్లాపూర్ మునిసిపాలిటీ అధికారులు తగిన చర్యలు తీసుకో(వాల)ని రోడ్ల పై నిలిచి వాహనాల రాక పోకలకు స్పీడ్ బ్రేకర్లు గా ఉంటున్న పశవులను తొలగించాలని వాహన చోదకులు కోరుతున్నారు.

# సర్పంచులతో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖాముఖి సమావేశం...

మహబూబ్ నగర్ బ్యూరో, జులై 23 (వార్త వేదిక సూర్య ):

దేవరకద్ర నియోజకవర్గంలోని చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్ గ్రామంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) కొత్తకోట మండల సర్పంచులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, ఇటీవల చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సర్పంచులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల అవసరాలను పరిశీలించి, ప్రతి గ్రామానికి నూతన అభివృద్ధి పనులను మంజూరు చేస్తూ సంబంధిత ప్రొసీడింగ్స్‌ను సర్పంచులకు అందజేశారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ఆక్రమ అరెస్ట్ పై నిరసన



**రామన్నపేట జులై 23( వార్త వేదిక సూర్య )**

నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ని అక్రమంగా అరెస్టు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రామన్నపేట పట్టణంలోని జూనియర్ కాలేజ్ సెంటర్‌లో నిర్వహించిన శాంతియుత నిరసన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న జగన్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పున్న జగన్మోహన్ మాట్లాడుతూ, దేశంలో విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా, ఏఐసీసీ నాయకత్వం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత ఆందోళనలు చేస్తుంటే వారిపై లాఠీచార్జ్ చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. విద్యార్థులకు మద్దతుగా ధర్నా చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారిని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండిపడ్డారు.

నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తూ ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్య అని అన్నారు.

విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని, ప్రశ్నాపత్రాల లీకేజీలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రతిపక్షాలపై కక్షపూరిత చర్యలు మానుకుని ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్ డిసిసి కార్యదర్శి కొత్తపల్లి అబ్రహం కుమార్ డిసిసి కార్యనిర్వాన కార్యదర్శి గుండాల నరసింహ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్ మార్కెట్ వైస్ చైర్మన్ సింగిరెడ్డి మల్లారెడ్డి సింగల్ విండో చైర్మన్ బిక్షం రెడ్డి పూస బాలకిషన్ కొమ్మాయగూడెం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి ఎన్నారం సర్పంచ్ ఎలుగాపురి జనని నర్సింగ్ రావు బా చెప్పుల సర్పంచ్ మా దేవి భూపాల్ రామన్నపేట ఉప సర్పంచ్ మోటే రమేష్ బత్తుల కృష్ణ గౌడ్ వనం చంద్రశేఖర్ సాల్వేర్ అశోక్ మొహమ్మద్ నాసర్ గుత్త నర్సిరెడ్డి వెంకటేశం పైళ్ల వెంకటరెడ్డి,లెంకల ప్రవీణ్ మొహమ్మద్ అజార్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ
# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**- యూత్ కాంగ్రెస్ డిమాండ్**

**భువనగిరి టౌన్ జూలై 23 , వార్త వేదిక సూర్య**

భువనగిరి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ మరియు ధర్నా నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో, విద్యార్థులకు మద్దతుగా శాంతియుతంగా నిరసన చేపట్టిన ఏఐ సీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ.ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ నిరసన ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ ఉపాధ్యక్షులు చేగురి బాలు మాట్లాడుతూ, దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీ దేశ విద్యా వ్యవస్థపై తీవ్ర మచ్చగా నిలిచిందన్నారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థుల న్యాయమైన డిమాం డ్లకు మద్దతుగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ. అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కిన చర్య అని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల గొంతు నొక్కే ప్రయత్నం చేయకుండా, నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఎడమ ప్రవీణ్ ,భువనగిరి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసుదేవ్ రెడ్డి,, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండల్,



ఎన్ఎస్‌యూఐ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు నోముల తరుణ్,యువజన కాంగ్రెస్ నాయకులు జానకిరామ్, కార్తీక్, దేవిసింగ్ నాయక్, ప్రశాంత్, వైకుంఠం కార్తీక్, జానీ, రవితేజ, సందాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి

**- సిర్పంగి స్వామి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు**



**యాదాద్రి జిల్లా: జూలై 23 ( వార్తా వేదిక సూర్య ):** అరూరు గ్రామంలోని నిరుపేద దళితులైన ఆరు కుటుంబాలకు చెందిన రైతుల కబ్జాలో గత 38 సంవత్సరాలుగా ఉన్నట్టి భూమిని అక్రమంగా పట్టా చేసుకొని రౌడీలతో గుండాలతో దళిత రైతులను బెదిరింపులకు గురిచేస్తూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైన బొందుగుల విద్యాసాగర్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. గురువారం రోజున ఆరూరు గ్రామంలోని దళిత రైతులైన వేముల బాబు, ఎట్టయ్య, నరసింహ, శ్రీరాములు, పెద్ద నరసింహ, రమేష్ ల కబ్జాలో 1988 నుండి ఉన్న భూమిని పరిశీలించిన అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిర్పంగి స్వామి మాట్లాడుతూ నిరుపేదలైన దళిత కుటుంబాలకు చెందిన ఆరుగురు రైతులు బొందుగుల అశోక్ రెడ్డి నుండి కొనుగోలు చేసి గత 38 సంవత్సరాలుగా కబ్జాలో ఉన్న రైతులను మోసం చేసి అక్రమంగా రెండెకరాల భూమిని సర్వే నెంబర్ 439 లో పట్టా చేసుకున్నారని దళిత రైతులు కబ్జాలో ఉన్న భూమి మీదికి కొంతమంది రౌడీలను గుండాలను తీసుకువచ్చి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని సంబంధిత రైతులు పోలీసులకు ఫిర్యాదు కాగా బొందుగుల విద్యాసాగర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయిందని వెంటనే అతనిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు నిందితుడుగా ఉన్న విద్యాసాగర్ రెడ్డికి స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అండదండలు ఉన్నాయని నెపంతో దళిత రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెంటనే పోలీస్ శాఖ అధికారులు రాజకీయ ఒత్తిడి లకు గురికాకుండా నిష్పక్షపాతంగా నిందితుల్ని వెంటనే అరెస్టు చేయాలని,జిల్లా కలెక్టర్ స్పందించి గత 38 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి కబ్జా కలిగిన దళిత రైతులకు విద్యాసాగర్ రెడ్డి పేరునుండి తొలగించి దళిత రైతులకు పట్టా మార్పిడి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో బాధితులు వేముల ఎట్టయ్య, వేముల నరసింహ, వేముల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఆధ్వర్యంలో మౌన దీక్ష

**- రాహుల్ గాంధీ ని అరెస్టు అప్రజాస్వామికం**




**భువనగిరి టౌన్ జూలై 23, వార్త వేదిక సూర్య :** భువనగిరి: యాదాద్రి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో మౌన దీక్ష. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య బద్దంగా తెలుపుతున్న ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన ఈ సందర్భంగా ఎస్సి సెల్ జిల్లా చైర్మన్ కాకునూరి మహేందర్ మాట్లాడుతూ నీట్ ప్రశ్నాపత్రం లీకేజి విషయంలో నైతిక భాధ్యత వహించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన రాజీనామా చేయాలనీ నిరసన తెలుపుతున్న విద్యార్థులను పాశవికంగా కొట్టడాన్ని నిరసిస్తూ వారి నిరసనకు సంఘీభావం తెలిపిన లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని, బిజెపి ప్రభుత్వానికి రోజుకు దగ్గర పడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శి నాగారం శంకర్, కౌన్సిలర్లు జాలిగం విఘ్నేష్, పోలిశెట్టి అనిల్, బొంతల నర్సింహా, నాయకులు జాలిగం శివ, బట్టు సందీప్, కొత్త జానీ, శివ, నరేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కూలీన ప్రహరీ గోడను పునర్నిర్మించాలి

**- సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి డిమాండ్**



**వలిగొండ: జులై 23 ( వార్తా వేదిక సూర్య )** వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కూలిపోయిన ప్రహరి గోడ స్థానంలో నూతన ప్రహరి గోడను నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. గురువారం రోజున వేములకొండ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ సుమారు 10 గ్రామాల నుండి రోజు వందలాదిమంది వివిధ రకాల అనారోగ్య సమస్యలతో వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యం కోసం వస్తున్నారని ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ ఉన్న ప్రహరీ గోడ అనేక చోట్ల ధ్వంసమై కూలిపోవడం జరిగిందని దీంతో అనేకమంది ఆసుపత్రి ప్రాంగణంలో వివిధ రకాల అసాంఘిక కార్యక్రమాలకు కేంద్రంగా చేసుకుంటున్నారని దీంతో ఆసుపత్రి సిబ్బంది మరియు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నూతన ప్రహరీ గోడను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రి ప్రాంగణంలో విపరీతమైన కోతుల, కుక్కల బెడద ఉన్నదని దీంతో ఆసుపత్రికి వచ్చేవారు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కోతుల మరియు కుక్కల బెడదను నివారించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అడిచర్లపల్లి ధర్మచారి,కర్ణకంటి మల్లేశం,శ్రీకాంత్, సత్తయ్య, నరసింహ, ల తోపాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ గృహాల మౌలిక వసతుల పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్**

**భువనగిరి టౌన్ జూలై 23,వార్త వేదిక సూర్య :** భువనగిరి మున్సిపాలిటీ సింగన్నగూడెం టూ బీహెచ్‌కే గృహ సముదాయంలో జరుగుతున్న మౌళిక వసతుల పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా గృహాలలో కరెంటు, త్రాగునీరు, పెయింటింగ్, మౌళిక వసతుల పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి, పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మిగిలిన మౌలిక సదుపాయాల పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.



ఈ కార్యక్రమంలో హౌసింగ్ సిబ్బంది,ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నారగుట్టపై మైనింగ్ ఏర్పాటును ప్రతిఘటించండి

**- 28న ప్రజాభిప్రాయ సేకరణలో ఐక్యత చాటండి**

**- క్రషర్ వల్ల ప్రజా జీవితాలు వ్యవసాయం నాశనమవుతాయి**

**- ఎండి జహంగీర్ సిపిఎం జిల్లా కార్యదర్శి**




**భువనగిరి టౌన్ జూలై 23, వార్త వేదిక సూర్య :**

భువనగిరి సుందరయ్య భవన్ లో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నారగుట్టపై స్టోన్ క్రషర్ (మైనింగ్) ప్రైవేట్ వ్యక్తులకు ప్రభుత్వం అనుమతి ఇవ్వవద్దని పల్లెర్ల అంజయ్య ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం రౌండ్ సేపు సమావేశంలో వివిధ గ్రామాల ప్రముఖులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రైతులు వృత్తిదారులు పాల్గొన్నారు .

ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ భువనగిరి మండలంలోని గౌస్ నగర్, తుక్కాపూర్, ఎర్రంబల్లి, నమాత్ పల్లి, గ్రామాల మధ్యన ఉన్న నారగుట్టపై మైనింగ్ క్రషర్ ఏర్పాటును ప్రాతికటించాలని , జనావాసాల మధ్య క్రషర్ ప్రతిపాదన ఉపసంహరించకుంటే ప్రజా పోరు తప్పదని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని వెంటనే దీనిని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈనెల 28న జరిగే ప్రజాభిప్రాయ సేకరణలో ముక్తకంఠంతో ప్రజలు రైతులు కార్మికులు సమస్త ప్రజా సంఘాలు ఐక్యత చాటి రద్దు అయ్యే వరకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. భువనగిరి మండలంలోని సర్వేనెంబర్ 119 , 139 లో ప్రభుత్వానికి చెందిన నారగుట్టపై 50 ఎకరాల విస్తీర్ణంలో మెసర్స్ ఆర్కె స్టోన్స్ ఇండస్ట్రీస్ కు మైనింగ్ కు అనుమతి ప్రతిపాదనలను తక్షణం రద్దు చేయాలని, ఈనెల 28 జరిగే ప్రజాభిప్రాయ సేకరణను వాయిదా వేయాలని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో పర్యావరణవేత్త నాగసేనారెడ్డి మాట్లాడుతూ. ప్రకృతిని కాపాడాలనిపర్యావరణాన్ని పరిరక్షించకపోతే భవిష్యత్ తరాలు మనని క్షమించవని చెట్లు, గుట్టలను రక్షించుకో రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని ప్రకృతిని విధ్వంసం చేయడం ద్వారా మానవ మనుగడకే ప్రమాదంగా పరిణమిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో జీడిమెట్ల రవీందర్ పర్యావరణ ఉద్యమకారులునమాత్ పల్లి సర్పంచ్ అతికం అరుణా లక్ష్మీనారాయణ గౌడ్ తుక్కాపురం మాజీ సర్పంచ్ నోముల మహేందర్ రెడ్డి, ప్రముఖ సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, ఎం సత్యనారాయణ వికలాంగుల సంఘం అధ్యక్షులు , బానోతు భాస్కర్ నాయక్, జి శ్రీనివాస్ చార్యులు , మాజీ ఎంపిటిసి నల్ల మాస సత్యనారాయణ, సిపిఐ నాయకులు దాసరి లక్ష్మయ్య,బత్తిని కుమార్ జిట్టా అంజిరెడ్డి భూషబోయిన నరసింహ ఏదునూరి మల్లేశం, గౌస్ నగర్ మాజీ ఉపసర్పంచ్ పాక వెంకటేశంఏదు మేకల మహేష్,వినోద్, వి పర్వతాలుతదితరులు పాల్గొన్నారు

## మిషన్ భగీరథ ద్వారా నీరు అందించాలి

**మోత్కూరు, జూలై 23 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా త్వరగా నూతన వాటర్ పైప్ లైన్ వేసి మిషన్ భగీరథ ద్వారా నీటిని అందించాలని మిషన్ భగీరథ అధికారులకు మున్సిపల్ కమిషనర్ గోలుకొండ నర్సయ్య సూచించారు. ఇటీవల మోత్కూరు మినీ ట్యాంక్ బండ్ ( చెరువు కట్ట) రోడ్డు జరుగుతున్న మరమ్మతుల కారణంగా మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ డామేజ్ కావడంతో అట్టి ప్రదేశాన్ని మిషన్ భగీరథ అధికారులతో గురువారం కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డిఈ నర్సింహ్మా రావు, ఏఈ నితిన్ రెడ్డి, మున్సిపల్ వాటర్ సప్లై



ఇంచార్జీ నర్సింహ్మాచారి , మిషన్ భగీరథ సిబ్బంది పాల్గొన్నారు.

# అమరుల యాదిలో గీతన్నల బస్సు యాత్రను జయప్రదం చేయండి

**- కల్లుగీత కార్మిక సంఘం పిలుపు**



**వలిగొండ: జూలై 23 (వార్తా వేదిక సూర్య) :**

అమర వీరుల యాదిలో జరుగు గీతన్నల బస్సు యాత్రను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గాజుల ఆంజనేయులు లు పిలుపునిచ్చారు. గురువారం రోజున వలిగొండ మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రంలో చారిత్రాత్మకమైన బస్సు యాత్రను జయప్రదం చేయండి రాష్ట్రంలో ఒక కోటి తాటి ఈత వృక్ష సంపదను ప్రకృతి మనకు ప్రసాదించింది వీటిపై గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు గీత కార్మికుల ఉపాధిని మెరుగుపరచాలని అన్నారు వృత్తిలో జరుగుతున్న ప్రమాదాలను నివారించాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో మనకు ఇచ్చిన హామీలు పెన్షన్ 4000 రూపాయలు చెట్ల పెంపకానికి5 ఎకరాల భూమి ప్రతి సొసైటీకి ఇవ్వాలని కోరారు కోటివరాల పథకంలో కళ్ళు గీత సొసైటీలకు ఇచ్చిన భూములకు ఫినిషింగ్ నీటి సౌకర్యం కల్పించి క తాటి ఈత ఖర్జూర చెట్లు నాటాలని అన్నారు వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని అందరూ వాడే విధంగా చైతన్యం కల్పించాలన్నారు నీరాకు రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన రూపాయలు 25 కోట్లు సంక్షేమానికి కేటాయించిన 67 కోట్లు వెంటనే విడుదల చేయాలని అన్నారు నందనంలోని నీరా సెంటర్ను ప్రారంభించాలని ప్రతి జిల్లాలో తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని అన్నారు అదేవిధంగా ఆగస్టు 18 సర్వే పాపన్న జయంతి రోజు ట్యాంక్ బండ్ పై విగ్రహం ప్రతిష్టాలని అన్నారు ఆగస్టు 9వ తేదీన వలిగొండ మండలానికి వచ్చే బస్సు యాత్రను జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పబ్బతి మల్లేశం కార్యదర్శి పలుసం స్వామి రేకల లక్ష్మీనారాయణ లింగరాజు పల్లి సర్పంచ్ లింగస్వామి కొండూరు అంజయ్య పబ్బు స్వామి ధనంజయ శ్రీకాంత్ మారయ్య గోపాల్ మల్లేశం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.పి ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఇటికాల చిరంజీవి



**అడ్డగూడూర్ జులై 23(వార్త వేదిక సూర్య):** టి.పి.సి.సి రాష్ట్ర నాయకులు మెర్సీ ఇంటర్నేషనల్ ఆర్గనైజషన్ చైర్మన్ ఇటికాల చిరంజీవి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని ఢిల్లీ లో వారి నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా భవిష్యత్ లో మరెన్నో పదవులు పొంది ప్రజా సేవలో అనునిత్యం ఉంటూ బడుగు బాలహీన వర్గాల పక్షాన నిలబడాలని ఆకాంక్షించారు వారితో పాటు వై.కె.ఆర్ డెవలపర్స్ అధినేత యానాల మదన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసారు

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 65 || శుక్రవారం జులై 24, 2026 ||




# మృతుని కుటుంబానికి మై విలేజ్ వాట్సాప్ గ్రూప్ ఆర్థిక చేయూత

**- రూ 50,500 నగదు , క్వింటన్నర బియ్యం అందజేత**



**మోత్కూరు, జులై 23 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని జామ చెట్లబావి వద్ద నిరుపేద కుటుంబానికి చెందిన రెడ్డబోయిన రవీందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆ గ్రామ మై విలేజ్ వాట్సప్ గ్రూప్ సభ్యులు ,దాతలు స్పందించి గురువారం ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా రూ. 45,500 , క్వింటన్నర బియ్యం, 9వ వార్డు కౌన్సిలర్ బీసు శ్రీకాంత్ గౌడ్ రూ.5000 లు అందించగా మొత్తం రూ.50,500 నగదు,క్వింటన్నర బియ్యం కౌన్సిలర్ బీసు శ్రీకాంత్ గౌడ్,మాజీ కౌన్సిలర్ ధబ్బేటి విజయ రమేష్ ల చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వాట్సప్ గ్రూప్ ప్రతినిధులు బీసు రాంబాబు,బట్టు నరేశ్,బీసు సత్తయ్య,ధబ్బేటి సోంబాబు, గనగాని మహేశ్, గణేష్,నాయకులు పర్రెపాటి యుగంధర్, ఎర్రబెల్లి క్రిష్ణ ,కుటుంబ సభ్యులు మవీర్, కవిత,భవాని తదితరులు పాల్గొన్నారు.

## నేడు మోత్కూరుకు మంత్రి వెంకట్ రెడ్డి రాక



**మోత్కూరు, జులై 23.( వార్త వేదిక సూర్య ):** తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాలు సినిమా టోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ నెల 24న మోత్కూరు మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొనున్నట్లు డిసిసి మాజీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రాజన్న గూడెంబిబి మోత్కూరు రహదారిని ఆర్ అండ్ బి అధికారులతో కలిసి రోడ్డు పరిస్థితిని సమీక్షించనున్నారని, అదేవిధంగా మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొంటారని చెప్పారు. అనంతరం మండలంలోని దత్తప్పగూడెం మాజీ ఎంపిటిసి ఎలుగు పార్వతమ్మ యాదయ్య కుమారుడు సందీప్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో మంత్రి పరామర్శించనున్నారని. తెలిపారు.

## జర్నలిస్టులకు ఆగస్టు 3 వరకు బస్ పాస్ గడువు పొడిగింపు

**- జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి**



**సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య జులై 23:** రాష్ట్ర , జిల్లా స్థాయిలలో పని చేస్తున్న జర్నలిస్టులకు 2026-2028 సంవత్సరాలకు సంబంధించిన అక్రిడిటేషన్ కార్డులు జారీ ప్రక్రియ ఇంకా కొనసాగుతున్నదని టి యు డబ్ల్యూ జె (ఐ జె యు ) సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. అర్హులైన వారికి కార్డుల జారీ ప్రక్రియ వివిధ దశలో ఉన్నదని అన్నారు.ఈ క్రమంలో కోర్టు ఉత్తర్వుల మేరకుఅక్రిడిటేషన్ కార్డులపై చెల్లుబాటు వ్యవధిని వచ్చే నెల అంటే ఆగస్టు మూడవ తేదీ వరకు పొడిగించారని చెప్పారు. దానికి అనుగుణంగా..పాత రాష్ట్ర , జిల్లా పాత్రికేయుల బస్ పాస్‌లన్నింటి చెల్లుబాటు వ్యవధిని 23.07.2026 నుండి 03.08.2026 వరకు (12) రోజులు పొడిగించారని పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారితో పాటు ఆర్టీసీ అధికారులకు ఉత్తర్వులు జారీ అయ్యాయని అన్నారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఉన్నతాధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారని బండారు యాదగిరి తెలిపారు.

## రేపు జరిగే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

**- పట్టణ ఎన్ఎస్యూఐ అధ్యక్షులు లోడి మహేష్ గౌడ్**



**ఆత్మకూరు (ఎం),జులై 23 ,(వార్త వేదిక సూర్య):**యాదాద్రి భువనగిరి జిల్లాఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై జరిగిన పోలీసు దాడులను తీవ్రంగా ఖండిస్తూ, రేపు నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పట్టణ ఎన్ఎస్యుఐ అధ్యక్షులు లోడి మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందన్నారు. దేశంలోని విద్యార్థులు న్యాయం కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే, వారిపై పోలీసులు దాడులు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష నిర్వహణలో పూర్తిగా విఫలమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)ను వెంటనే రద్దు చేయాలని, ఈ వ్యవహారానికి పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దాడులపై నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల తరఫున గొంతెత్తుతున్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ఆయన విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసిన వారిని కాపాడుతూ, ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం, అరెస్టులు చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. కావున రేపు జరిగే విద్యాసంస్థల బంద్‌లో ఎన్ఎస్ యుఐ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.






# రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ చౌటుప్పల్ వలిగొండ రోడ్డులో కాంగ్రెస్ నాయకుల ధర్నా



**చౌటుప్పల్, జులై 23(వార్త వేదిక సూర్య ):** కేంద్ర ప్రభుత్వం విద్యార్థులు, యువతపై లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఆ ఘటనను నిరసించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ పిసిసి పిలుపుమేరకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని వలిగొండ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మోగదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీని అరెస్టు చేయడం చాలా దుర్మార్గమైన చర్య బిజెపి చేస్తుందని ఆమె అన్నారు. నేటి విద్యార్థులకు లీకేజీ బాధ్యత వహించాల్సిన బిజెపి ప్రభుత్వం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఈ నిరసనలో నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం డౌన్ డౌన్", "ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి", "రాహుల్ గాంధీని వెంటనే విడుదల చేయాలి అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గోషికే వినయ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మున్సిపాలిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాసరెడ్డి, సుర్వి నరసింహా గౌడ్ , నాయకులు చెన్నగోని అంజయ్య గౌడ్, ఉడుగు రమేష్ గౌడ్, పాక చిరంజీవి, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, సందగళ్ళ సతీష్ గౌడ్, చింతల సాయిలు, బాబా షరీఫ్, ఎండి. అన్ను బాయ్, బొడిగె ఆనంద్ గౌడ్, దీప రాజు ముదిరాజ్, పోలోజు శ్రీనివాసాచారి మండల ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి**

**అడ్డగూడూరు, జులై 23(వార్త వేదిక సూర్య):** తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ (గా×=) ప్రక్రియను వేగవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏలు) సూచించినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన చివరి తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో అర్హత కలిగిన ఒక్క ఓటరు పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఏలపై ఉందని ఆయన పేర్కొన్నారు.ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన ఎన్యుమరేషన్ ఫారాలను సకాలంలో నింపించి సంబంధిత అధికారులకు సమర్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఓటర్ల హక్కులను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేయాలని కోరారు.ఇప్పటికే ఎన్యుమరేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన బీఎల్ఓలకు ప్రభాకర్ రెడ్డి అభినందనలు తెలిపారు

# ప్రత్యామ్నాయ పంట సాగులపై రైతులకు అవగాహన



**మోత్కూరు, జులై 23 ( వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో తక్కువ వర్షపాతం, వర్షా బావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు ప్రస్తుత వాతావరణం అనుగుణంగా పంటల సాగులో వైవిధ్వీకరణ ను పాటించాలని మండల వ్యవసాయ అధికారి, వద్దేమాన్ కీర్తి సూచించారు. గురువారం మండలంలోని రాగి బావి, పాటిమట్ల, అనాజిపురం, దత్తప్పగూడెం గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్ నినో ప్రభావం పై రైతులకు ప్రత్నామ్మయ పంటల సాగులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు శాస్త్రీయ సలహాలను పాటిస్తూ వాతావరణ అనుకూల పంటల సాగు ద్వారా స్థిరమైన ఆదానే ఆదాయాన్ని సాధించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంది సాగును ప్రోత్సహించే ఉద్దేశంతో పి.ఆర్.జి. బిబి176 రకం పంది విత్తనాలను సబ్సిడీపై అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.. ప్రస్తుతం వర్షపాతం లోటు ఎల్ ని నో ప్రభావంతో ఏర్పడే వాతావరణం అనిశ్చిత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు కేవలం ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్వీకరణ చేపట్టాలని సూచించారు. అనంతరం తహశీల్దార్ పి.జ్యోతి మాట్లాడుతూ ఎల్. ని నో ప్రభావం ఉండటం వల్ల తక్కువ నీటి లభ్యతతో సాగు చేయగల కందులు ,చిరుధాన్యాలు, నూనె గింజలు పంటలు కూరగాయలు వంటి ప్రత్యామ్నుయ పంటలను రైతులు ప్రోత్సహించాలని కోరారు. అదేవిధంగా దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని పొందేందుకు నీటి వసతి కలిగిన పెద్ద రైతులు ఆయిల్ ఫామ్ సాగును కూడా ప్రోత్సహించాలన్నారు. ఈ వర్షాబావ పరిస్థితులలో వ్యవసాయ రంగంపై పడే ప్రతికూల ప్రభావాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ లు జి కళ్యాణి, ఆర్. సింహ ప్రసాద్, దత్తప్పగూడెం సర్పంచ్ గుండు యాదగిరి, అనాజిపురం ఉప సర్పంచ్ గోరుపల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.ఆర్ ను కలిసిన సోంమల్లు



**మోత్కూరు, జులై 23 ( వార్త వేదిక సూర్య):** బి.ఆర్. ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ను గురువారం రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షులు కొండ సోంమల్లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోత్కూరు మండలంలో బి.ఆర్. ఎస్. పార్టీ పనితీరును కేటీఆర్ అడిగి తెలుసుకున్నారని సోంమల్లు తెలిపారు. అనంతరం కేటీఆర్ కు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు.

## నేడు మోత్కూరుకు ఎమ్మెల్యే రాక



**మోత్కూరు, జులై 23 ( వార్త వేదిక సూర్య):** ఇటీవల నూతనంగా ఎన్నికైన చేనేత పారిశ్రామిక సహకార సంఘం పాలకవర్గం ప్రమాణ స్వీకారం ఈ నెల 24 స్థానిక ఎస్.ఎం. ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు చేనేత పారిశ్రామిక సంఘం నూతన అధ్యక్షులు వంగరి రాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రమాణస్వీకరానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు.చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం



**మోత్కూరు, జులై 23 ( వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మోత్కూరు ప్రబారి దండు శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం ,కొత్త సామాజిక భద్రత పెన్షన్లు, వింతంతో పెన్షన్లు, దివ్యాంగుల పెన్షన్లు ,ఆడపడుచుల వివాహాలకు తులం బంగారం, 18 ఏళ్ల నిండిన మహిళల స్కూటీ లతో నెలకు 2500 అనేక హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ కూడా ఎన్నికల ముందు మోత్కూరు లో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ఆర్టీసీ బస్ డిపో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బిక్కేరు బ్రిడ్జి రెండు వరుసల వెడల్పు రాజన్నబి గూడెం మోత్కూరు దత్తప్పగూడెం మోత్కూరు (రహదారులు ) అనేక అంశాలపై హామీలు ఇచ్చి నేటికి ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే ఇచ్చిన హామీలపై త్వరలో భాజపా కార్యాచరణ రూపొందించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో భాజపా మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్ గుప్తా, యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మోత్కూరు, జులై 23 (, వార్త వేదిక సూర్య):**



యాదాద్రి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వద్ద కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, గుప్తా పిఎసిఎస్ చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, జిల్లాకాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వంగాల సత్యనారాయణ, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి,జిల్లా కార్యదర్శులు అవిశెట్టి అవిల్లమల్లు, కూరెళ్ల శ్రీరాములు, రాష్ట నాయకులు ,పర్రెపాటి యుగేందర్,ఎర్రవెల్లి క్రిష్ణ ,కౌన్సిలర్లు కారుపోతుల వెంకన్న, బీసు శ్రీకాంత్, పన్నాల శ్రీ విద్యా శ్రీనివాస్ రెడ్డి, మెంట రమణ నగేష్, కురిమిళ్ళ ప్రమీల రాములు, మార్కెట్ డైరెక్టర్ ఎండీ సమీర్,పట్టణ మహిళా అధ్యక్షులు అన్నెపు పద్మ,యూత్ అధ్యక్షులు ఎరసానిపల్లి సందీప్, యూత్ ఉపాధ్యక్షులు సుంకిశాల అనిల్, అవిశెట్టి కిరణ్,ఎడ్ల శ్రీను,షాకీర్, తదితరులు పాల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ..... ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినోత్సవం పురస్కరించుకొని స్థానిక కొత్త బస్టాండ్ వద్ద యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కందుల విక్రాంత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ నాయకులు ఎం.డి. ఆయాజ్, ఎస్.కె బాబర్, స్వామి తదితరులు పాల్గొన్నారు. నూర్ ఏ.మసీదులో...... స్థానిక నూర్ ఏ మసీదులో చిన్నారులకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏర సానపల్లి సందీప్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ. చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు అవిశెట్టి కిరణ్ కుమార్ ,నాయకులు ఎం.డి. షాకీర్ ,బుషిపాక నరేష్ తదితరులు పాల్గొన్నారు.






Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**